సాక్షి 24/7
గుంటూరు
బుధవారం 23-8-2017



హిందూ ఫార్మసీ కళాశాలలో డ్రగ్ టెస్టింగ్ లేబరేటరీ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి నడ్డా, పక్కన మంత్రి కామినేని

ఏడాదిలోగా ఎయిమ్స్ పూర్తి

- కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జేపీ నడ్డా
- ఆర్‌హెచ్‌సీ భవనాల ప్రారంభం

18



మట్టి గణపయ్యకు జై



పర్యావరణానికి ఎలాంటి హానీ కలిగించని మట్టి విగ్రహాలను పూజించాలని స్వచ్ఛంద సేవా సంస్థలు, ధార్మిక సంస్థలు ప్రచారం చేస్తున్నాయి. శుక్రవారం నుంచి వినాయక చవితి వేడుకలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మట్టి విగ్రహాల ప్రాధాన్యంపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

2లో

'నారాయణ' బస్సులకు బ్రేక్

2

కబ్జాదారుల
వెన్నులో వణుకు



- కొప్పకొండ చెరువుల ఆక్రమణపై కేసు దాఖలు
- ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని జిల్లా కోర్టు ఆదేశాలు
- పలు అంశాలకు వివరణ ఇవ్వాల్సి ఉండటంతో కబ్జాదారులకు అండగా ఉన్న నాయకుల్లో దడ
- సెప్టెంబర్ 19 వరకు గడువు

3లో

మట్టి గణపయ్యకు జై

మరో రెండ్రోజుల్లో వినాయక చవితి వస్తోంది. విగ్రహాల తయారీ చేసి కళాకారులు అమ్మకపు పనిలో బిజీబిజీగా ఉన్నారు. యువత పోటాపోటీగా తమ కాలనీల్లో విగ్రహాలు నిలిపేందుకు సిద్ధమవుతున్నారు. రంగురంగుల విగ్రహాలు, రకరకాల భంగిమల్లో ఉన్న ప్రతిమలు కొనడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే.. పర్యావరణానికి మేలు చేసే మట్టి విగ్రహాల గురించి మాత్రం ఎవరూ అంతగా పట్టించుకుంటున్నట్లు కనిపించడం లేదు. దీనిపై ఒక్కొక్కరుగా స్పందించి పీఓపీ రహిత వేడుకులకు నాంది పలకాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



గుంటూరులో పంపిణీకి సిద్ధంగా మట్టి విగ్రహాలు

- ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలతో పర్యావరణానికి హాని
- రసాయనిక రంగుల వెనుక పొంచి ఉన్న ముప్పు
- మట్టి విగ్రహాలతోనే పర్యావరణ హితం
- శుక్రవారం నుంచి చవితి వేడుకలు
- కొరవడిన ప్రభుత్వ ప్రచారం

పాత గుంటూరు: వినాయక చవితి వేడుకలకు ఇప్పుడు ఎక్కువ మంది పీఓపీ విగ్రహాలే వినియోగిస్తున్నారు. వీధుల్లోని విక్రయ కేంద్రాల్లో ఎక్కడ చూసినా పీఓపీ విగ్రహాలే దర్శనమిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక ఉద్యమకారులు మట్టి విగ్రహాలనే వాడాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. రసానియక రంగులు, పీఓపీ విష ప్రభావాలపై కొందరైనా అవగాహన కల్పించుకుని మరికొందరికైనా అవగాహన కల్పిస్తే పర్యావరణానికి మేలు జరిగే అవకాశం ఉంది. పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం కనీస ప్రచారం కూడా నిర్వహించకపోవడం దురదృష్టకరం. ముందు నుంచే ప్రచారం చేస్తే ఎంతోకొంత మేలు జరిగేది.

పీఓపీతో అనర్థాలు

జిప్సంను 120 నుంచి 180 డిగ్రీల వరకు వేడి చేస్తే అది ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ (పీఓపీ)గా మారుతుంది. దీనికి నీరు తాకగానే గట్టిపడే స్వభావం ఉంటుంది. దీనినే విరిగిన ఎముకలు, కీళ్లకు కట్టుకట్టడానికి కూడా వినియోగిస్తారు. ఇళ్ల పైకప్పుల నిర్మాణం, వేదిక అలంకరణలు, నల్లబల్ల తయారీకీ వాడతారు. ఇది నీటిలో కరగదు. నీటిలో ప్రాణవాయువు తగ్గించి జలచరాలకు హాని చేస్తుంది. నీటి కాఠిన్యాన్ని పెంచి నాణ్యతపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. నీటిలో ఆమ్లత్వాన్ని పెంచుతుంది. విగ్రహాల తయారీలో వాడే రంగుల్లో పాదరసం, కాడ్మియం, సీసం తదితర రసాయనాలు జలచరాల జీవవ్యవస్థను దెబ్బతీస్తాయి. ఇవి కలిసిన నీరు తాగినా, తాకినా చర్మ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది.

మట్టి విగ్రహాలతో ప్రయోజనాలెన్నో...

మట్టి విగ్రహాల ధర చాలా తక్కువ. రూ.20 నుంచి రూ.100లోపు మార్కెట్‌లో లభిస్తాయి. ఇవి నీటిలో సులభంగా కరుగుతాయి. కాలుష్యాన్ని కలిగించవు. చెరువులోని బంక మట్టిని బయటకు తీస్తారు కాబట్టి చెరువు నిల్వ శాతమూ పెరుగుతంది. పెరిగి భూగర్భ జలాలు పెంపొందుతాయి.

ఏదైనా ఒకే పూజ..



చవితి పూజలకు పీఓపీ విగ్రహాలకు బదులు మట్టి విగ్రహాలు వాడాలి. హంగూఆర్భాటాలకు పోయి పీఓపీ విగ్రహాలు విచ్చలవిడిగా వాడటం సరికాదు. వినాయకుడిని సహజమైన పసుపు, కుంకుమతో విగ్రహాన్ని అలంకరించాలి. భవిష్యత్తు తరాలకు మంచి సందేశం ఇవ్వాలంటే మట్టి విగ్రహాలనే వాడాలి.

– వేణు, అర్చకుడు

మట్టి బొమ్మల తయారీకి తెనాలి మంచిపేరు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న మట్టి వినాయ ప్రతిమలు

తెనాలి అర్బన్: మట్టి వినాయక ప్రతిమల తయారీకి తెనాలి కేంద్రంగా మారింది. పట్టణంలోని అయితానగర్‌లోని ముట్లూరువారి వీధిలో నివసిస్తున్న 25 కుటుంబాలు 65 ఏళ్ల ఉంచి ఇదే వృత్తిలో కొనసాగుతున్నాయి. పర్యావరణాన్ని పరిరక్షించాలనే సదుద్దేశంతో ఏళ్ల నుంచి మట్టి బొమ్మలు తయారు చేస్తున్నాయి. మట్టి మినహా ఎలాంటి హానికర పదార్థాలను వినియోగించకుండా ఏటా ఒక్కో కుటుంబం 60 వేలకు పైగా మట్టి ప్రతిమలు తయారు చేస్తున్నాయి. రాష్ట్రంలోని చీరాల, ఒంగోలు, విజయవాడ, ఏలూరు, తెలంగాణలోని హైదరాబాద్, పాల్వంచ, జిల్లాలోని గుంటూరు, బాపట్ల, పొన్నూరు, రేపల్లె, నరసరావుపేటకు చెందిన పలు స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, ప్రభుత్వ శాఖల అధికారులు ఏటా ఇక్కడికి ప్రతిమలు కొనుగోలు చేస్తుంటారు.

ఈ ఏడాది కూడా విక్రయాలు..

ఈ ఏడాది హైదాబాద్‌కు 20 వేలు, ఒంగోలుకు 10 వేలు, చీరాలకు 2 వేలు, గుంటూరుకు వెయ్యి, పాల్వంచకు 2 వేలు, ఏలూరుకు 3 వేలు ప్రతిమలు పంపుతున్నట్లు తయారీదారులు తెలిపారు. తెనాలిలో కూడా పలు సంస్థల నిర్వాహకులు వందల సంఖ్యల్లో ఆర్డర్ ఇచ్చారన్నారు. ప్రతిరోజు ఒక్కో కుటుంబం సుమారు రెండు వందల ప్రతిమలు తయారు చేస్తామని చెబుతున్నారు. ఒక్కో ప్రతిమను కేవలం రూ.15 నుంచి రూ.50కే విక్రయిస్తామంటున్నారు.

తెనాలి ప్రతిమలకు మంచి పేరుంది



తెనాలిలో చేసిన మట్టి వినాయక ప్రతిమలకు మంచి పేరుంది. అందువల్ల ఇక్కడి వచ్చి వేల ప్రతిమలకు ఆర్డర్ ఇస్తుంటారు. ఏటా మట్టి ప్రతిమలకు ఎక్కువ ఆర్డర్లు వస్తున్నందున మనగలుగుతున్నాం. మట్టి వినాయకులతో పర్యావరణానికి మేలే కానీ చేటు ఏమాత్రం లేదు.

– కానూరి శైలజ, తయారీదారు



వినూత్న ఆలోచనలు..

చవితికి కుండీల్లో విగ్రహాలు అందుబాటులోకి రానున్నాయి. వినాయకుడిని తయారు చేసేటప్పుడే కుండీలో మొక్కల విత్తనాలు ఉంచి తయారు చేస్తారు. దానిపై విగ్రహం ఉంచుతారు. నిమజ్జనం సమయంలో మెల్లగా విగ్రహం కరిగేలా నీరు పోస్తారు. కరిగిన బంకమట్టి మొక్కలకు పోషకంగా పనికి వస్తుంది.

పూల కుండీలో అమర్చిన మట్టి విగ్రహం

నారాయణ స్కూల్ బస్సులకు బ్రేక్

- జిల్లాలో నిలిచిన 50 బస్సులు
- బకాయిలు పేరుకుపోవడంతో బస్సులు ఆపేసిన కాంట్రాక్టర్
- రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



తెనాలిలో బస్సు లేకపోవడంతో ఆటోలో వెళుతున్న విద్యార్థులు

గుంటూరు ఎడ్యుకేషన్: జిల్లాలో నారాయణ విద్యాసంస్థలకు చెందిన బస్సులు మంగళవారం ఎక్కడిక్కడక నిలిచిపోయాయి. బస్సులను నడుతువున్న ప్రైవేటు కాంట్రాక్టర్‌కు సంస్థ బకాయిలు చెల్లించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా 50 బస్సులు నిలిపివేశాడు. సంస్థ పరిధిలో గుంటూరు నగరంతో పాటు జిల్లాలోని పలు మున్సిపాలిటీల్లో 16 క్యాంపస్‌లు నడుస్తున్నాయి. ఆయా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను ఇళ్ల నుంచి పాఠశాలకు, తిరిగి ఇళ్లకు చేరవేసేందుకు 50 బస్సులు నడుస్తున్నాయి. నారాయణ ఇంగ్లిష్ మీడియం స్కూల్ పేరుతో ఉన్న బస్సులు నడిపే బాధ్యతను సంస్థ ఓ ప్రైవేటు కాంట్రాక్టర్‌కు అప్పగించింది. విద్యార్థులను తరలించేందుకు గాను సంస్థ ఒక్కో బస్సుకు నెలకు రూ. 65 వేల చొప్పున చెల్లించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. రాకపోకలకు గాను ఒక్కో విద్యార్థి నుంచి ఏడాదికి రూ.5 వేల నుంచి రూ.7 వేల వరకూ వసూలు చేస్తోంది. విద్యార్థుల ఫీజు కాక రవాణా ఖర్చుల కింద అదనంగా వసూలు చేస్తున్న యాజమాన్యం సంబంధిత రుసుము కాంట్రాక్టర్‌కు చెల్లించని కారణంగా బకాయిలు పేరుకుపోయాయి.

రూ. కోటి మేర బకాయిలు..

జిల్లాలో 50 బస్సులకు గానూ రెండేళ్లుగా రూ.కోటి మేరకు బకాయిలు పేరుకుపోవడంతో సదరు కాంట్రాక్టర్ మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 50 బస్సులను ఎక్కడికక్కడ నిలిపివేశాడు. ప్రతి రోజూ తమ పిల్లలను పాఠశాల బస్సుల్లో పంపించే తల్లిదండ్రులు మంగళవారం బస్సు కోసం ఎదురు చూసీ చూసీ సమాచారం తెలుసుకునేందుకు ఆయా క్యాంపస్ ఫోన్ నంబర్లను సంప్రదించారు. కాంట్రాక్టర్‌కు డబ్బు చెల్లించకపోవడంతోనే బస్సులు నిలిపివేశారనే విషయాన్ని బయటకు తెలియనివ్వరాదంటూ యాజమాన్యం ఇచ్చిన ఆదేశాలతో సిబ్బంది బస్సులు బ్రేక్ డౌన్ అయ్యాయని, ఫిట్‌నెస్ కోసం తీసుకెళ్లారని తల్లిదండ్రులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

జిల్లాలో పలుచోట్ల..

జిల్లాలో గుంటూరుతో పాటు తెనాలి, మంగళగిరి, సత్తెనపల్లి, బాపట్ల, పిడుగురాళ్ల, మాచర్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, పెద పరిమి ప్రాంతాల్లో మంగళవారం విద్యార్థులు నానాతంటాలు పడి పాఠశాలలకు వెళ్లారు. విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చేపోయే వాహనాలు ఆపి స్కూళ్లకు పంపించారు. బస్సులు నిలిపివేయడంపై యాజమాన్యం తీరుపై మండిపడుతున్నారు. సదరు కాంట్రాక్టర్‌ను విజయవాడలోని నారాయణ సెంట్రల్ కార్యాలయానికి పిలిచి చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది.

విలువిద్య క్రీడాకారిణి జ్యోతిసురేఖకు ఆహ్వానం



వడ్డేశ్వరం (తాడేపల్లి రూరల్): కె.ఎల్.యూనివర్సిటీ విద్యార్థిని, అంతర్జాతీయ విలువిద్య క్రీడాకారిణి వెన్నం జ్యోతిసురేఖ అర్జున అవార్డు అందుకునేందుకు ఈ నెల 28వ తేదీన న్యూఢిల్లీకి రావాలని కేంద్ర యువజన క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి అధికారికంగా లేఖను అందుకుందని యూనివర్సిటీ క్రీడా విభాగం అసోసియేట్ డీన్ కాకర్ల హరికిశోర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకోనందన్నారు. 30వ తేదీ ఉదయం తిరిగి వచ్చాక ఆహ్వాన వేడుకకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థిని ఎంపికపై కేఎల్‌యూ అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రాజాహరీన్, ఛాన్సలర్ ఎం.రామ్మూర్తి, ఉపకులపతి ఎల్.ఎస్.ఎస్.రెడ్డి, రిజిస్ట్రార్ టి.ఉమామహేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

- కొప్పుకొండ భూఆక్రమణలపై జిల్లా కోర్టు కీలక ఆదేశాలు
- ప్రజాసంఘాలు వేసిన కేసుకు స్పందన
- ప్రతివాదులు వచ్చేనెల 19లోపు కౌంటర్ దాఖలు చేయాలని హుకుం
- కబ్జాదారులకు దన్నుగా నిలిచిన ఎమ్మెల్యేకు కరువైన కంటి కునుకు

కబ్జాదారుల వెన్నులో వణుకు


కొప్పకొండలో అక్రమంగా ఏర్పాటు చేసిన చేపల చెరువు (ఫైల్)

వినుకొండ: కొప్పుకొండ భూఆక్రమణదారులు, చెరువుల కబ్జాదారులపై ప్రజాసంఘాలు వేసిన కేసు వారి వెన్నులో వణుకు పుట్టిస్తోంది. నిందితుల్లో ఒకరైన ఏజీపీ రామకోటేశ్వరరావుకు మద్దతుగా ఉన్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, సీఐ జి.శ్రీనివాసరావు కూడా తమ కౌంటర్లను మరుసటి వాయిదాలోపు కచ్చితంగా కోర్టుకు నివేదించాలని సూచించడంతో అది కోర్టు ఆర్డర్ వారికి మింగుడు పడని విషయంగా మారింది. వినుకొండ మండలంలోని కొప్పుకొండ వద్ద 300 ఎకరాల ప్రభుత్వ పోరంబోకు, వాగు పోరంబోకు, చుక్కల భూములు, పేదలకు చెందిన సోసైటీ భూములు ఆక్రమణలకు గురయ్యాయి. ఆక్రమణదారులు ఎలాంటి అనుమతులు లేకుండానే చేపల చెరువులుగా మార్చి వాటిలో చేపల పెంపకాన్ని చేపట్టారు. దీంతో దిగువ ప్రాంతంలోని మాగాణి భూములకు చుక్కనీరు వెళ్లకపోవటంతో రైతులు, కడుపుమండిన పేదలు ప్రజాసంఘాలు, పలు రాజకీయపార్టీల మద్దతుతో ఆక్రమణదారులపై పోరుబాట పట్టిన విషయం విధితమే.

జిల్లా కోర్టు ఆదేశాలు

చెరువుల కబ్జా విషయమై ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు మొదట్లోనే వ్యతిరేకించాయి. బాధితుల పక్షాన నిలిచి సంఘీభావం భూములు పేదలకే చెందాలని పోరుసల్పాయి. జిల్లా కోర్టుకు, సెక్రటేరియట్‌కు, పలు విభాగాల ఉన్నతాధికారులకు అనేక ఫిర్యాదులు కూడా చేశారు. జిల్లా కోర్టు ఫిర్యాదును స్వీకరించి మండల లీగల్ సెల్‌అథారిటీ కేసును విచారించాలని ఆదేశించడంతో అక్రమార్కుల్లో ఆందోళన మొదలైంది. ఈ నేపథ్యంలో వాయిదాకు హాజరైన ప్రతివాదులు తమ కేసు లీగల్ సెల్ అథారిటీ పరిధిలోకి రానందున డిస్మిస్ చేయాలని కోరారు. ఫిర్యాదుదారుల తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది వై.కె న్యాయం చేయమని కోర్టును కోరడంతో జిల్లా కోర్టు పరిశీలించి ప్రతివాదులు తప్పనిసరిగా సెప్టెంబరు 19లోపు తమ కౌంటర్‌ను రాతపూర్వకంగా దాఖలు చేయాలని రెండురోజుల క్రితం ఆదేశాలు జారీ చేసింది. దీనిపై ప్రజా సంఘాల నాయకులు, బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కౌంటర్ దాఖలుపై మల్లాగుల్లాలు

కోర్టుకు ప్రతివాదులు రాత పూర్వకంగా కౌంటర్ దాఖలు చేస్తే జరిగితే భవిష్యత్తులో జరిగే విచారణలు అన్నింటికీ అదే ఆధారమవుతుందని, ఇబ్బందులు తప్పవని భూ ఆక్రమణదారులు మల్లాగుల్లాలు పడుతున్నారు. వాస్తవానికి 18 ఎకరాలకు మాత్రమే రిజిస్ట్రేషన్ అయినట్లు ఆధారాలు ఉండగా, మరో 300 ఎకరాలకు పైగా భూమి ఎలా తమ సొంతమైందో వారు వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. దీనికి తోడు రెవెన్యూ రికార్డులను కూడా కోర్టు పరిశీలనకు తీసుకుంటే చుక్కల భూములు, వాగు పోరంబోకు భూముల ఆక్రమణలు వెలుగులోకి వస్తాయన్న భయం వారిని వెంటాడుతోంది. అంతే కాకుండా పేదలకు చెందిన సొసైటీ భూమి ఎలా కొనుగోలు చేశారని కోర్టు ప్రశ్నిస్తుందన్న భయం కూడా వారిని వేధిస్తోంది. ఇదంతా ఒక ఎత్తు అయితే ఎమ్మెల్యే జీవీ, పట్టణ సీఐలు కేసులో ప్రతివాదులుగా ఉండటం వారికి తలనొప్పి తెచ్చిపెడుతోంది. నియోజకవర్గంలో కబ్జాదారులకు వెన్నుదన్నుగా నిలుస్తుంది ఎమ్మెల్యేనే అని బాహాటమవుతుందని మరోవైపు నాయకులు కూడా తలలు పట్టుకుంటున్నట్లు సమాచారం. ఇప్పటివరకూ ఆక్రమణదారులు చెప్పినట్లల్లా ఆడి, రైతులపై అక్రమ కేసులు బనాయిస్తామని బెదిరించిన సీఐపై కూడా వేటు పడుతుందనే చర్చ నడుస్తోంది.

కోర్టును ఆశ్రయించనున్న బాధితులు

నియోజకవర్గంలో యథేచ్ఛగా జరుగుతున్న భూఆక్రమణలపై బాధితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు సమాచారం. కొప్పుకొండ ఆక్రమణలపై ప్రజా సంఘాలు ఇప్పటికే కోర్టును ఆశ్రయించడం, న్యాయస్థానం పేదలకు అనుకూలంగా స్పందించడంతో బాధితులకు మార్గం చూపినట్లయింది. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల, ఈపూరు మండలం నాగార్జునతండా, నూజెండ్ల మండలాలకు చెందిన పలువురు బాధితులు న్యాయపోరాటానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. నిన్నమొన్నటివరకూ బాధితులపై విరుచుకుపడిన వారికి ఈ పరిణామాలన్నీ కొరకరాని కొయ్యగా మారుతున్నాయి.

ఇందిరానగర్‌లో కొనసాగుతున్న పికెట్


విచారణలో పాల్గొన్న తహసీల్దార్ శివనాగిరెడ్డి

- రెండు వర్గాల మధ్య దాడుల నేపథ్యంలో పహారా
- మద్యం తాగి మహిళల పట్ల యువకుడి అసభ్యప్రవర్తనే కారణం
- విచారణ చేపట్టిన అధికారులు.. గాయపడిన వారిని పరామర్శించిన ఎమ్మెల్యే

వినుకొండ టౌన్: బహిరంగంగా మద్యం తాగి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినందుకే ఇందిరానగర్‌లో ఇరువర్గాల మధ్య వివాదం దాడులకు దారితీసినట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి ఇందిరానగర్‌లో రెండు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ వివాదం పదిరోజుల కిందట ఇందిరానగర్‌లో జరిగిన వివాహ వేడుకలో ఒక వర్గానికి చెందిన యువకుడు మద్యం తాగి యువతుల పట్ల అసభ్యంగా మాట్లాడటం వల్ల సదరు యువతి తల్లిదండ్రులు అతనికి దేహశుద్ధి చేసి పంపారు. ఆదివారం జరిగిన అమ్మవారి జాతర ఊరేగింపులో సదరు యువకుడు గతంలో గొడవపడిన యువతి తండ్రిని స్కూటర్‌తో ఢీకొట్టి గాయపరిచినట్లు ఒక వర్గం చెబుతోంది. ఈ విషయమై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ప్రత్యర్థి వర్గం కూడా తమపై ఫిర్యాదు చేశారంటున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల ప్రజలు సోమవారం సాయంత్రం ఒకరినొకరు దూషించుకుంటూ దాడులకు పాల్పడ్డారు. దాడుల్లో ఏడుగురికి గాయాలయ్యాయి. అయితే అక్కడి వార్డు కౌన్సిలర్ వివాదంపై సర్ది చెప్పాల్సి ఉండగా, మరికొంత రెచ్చగొట్టడం వల్లే దాడులు జరిగాయని ఒక వర్గానికి చెందిన మహిళలు ఆరోపిసున్నారు. తమ ఇళ్లపై రాళ్లు విసిరి రేకులు పగులగొట్టారని, అడ్డువచ్చిన వారిని గాయపరచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

విచారణ చేపట్టిన తహసీల్దార్..

దాడులు జరిగిన ఇందిరా నగర్‌లో తహసీల్దార్ శివనాగిరెడ్డి మంగళవారం విచారణ చేపట్టారు. వివాదం జరిగిన తీరు, దాడులకు పాల్పడిన వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గాయాల పాలై ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారని పరామర్శించారు.

కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే జీవీ..

ఇందిరా నగర్ కాలనీని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మంగవారం సందర్శించారు. దాడుల్లో గాయాలపాలై ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు. దోషులు ఎవరైన చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఘటన జరిగిన వెంటనే అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు.

కొనసాగుతున్న పికెట్..

పట్టణంలోని ఇందిరానగర్‌లో సోమవారం రాత్రి ఇరువర్గాల వారు దాడులు చేసుకున్న నేపథ్యంలో పోలీసు పికెట్‌ను కొనసాగిస్తున్నట్లు డీఎస్పీ కె.నాగేశ్వరరావు తెలిపారు. పూర్తిగా పరిస్థితులు అదుపులో ఉన్నాయని ఎటువంటి భయాందోళనకు గురికావాల్సిన పనిలేదన్నారు.

ఘర్షణ కేసులో 15 మంది అరెస్టు

వినుకొండ టౌన్: క్షణికావేశంలో తప్పులు చేస్తే వాటి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని డీఎస్పీ నాగేశ్వరరావు హెచ్చరించారు. ఆదివారం ఇందిరానగర్ కట్టపై జరిగిన స్వల్ప వివాదం సోమవారం దాడులకు దారితీయడంతో ఇరువర్గాలకు చెందిన 13 మంది గాయపడిన విషయం విదితమే. మంగళవారం పోలీసులు 15 మందిని అరెస్టు చేశారు. ఈ మేరకు డీఎస్పీ స్థానిక పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ దళిత సామాజిక వర్గానికి చెందిన దూపాటి సురేంద్రతో పాటు మరో ఆరుగురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనపై అట్రాసిటీ, హత్యాయత్నం కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. కేసులో మరో సామాజిక వర్గానికి చెందిన 15 మందిని అరెస్టు చేసి న్యాయమూర్తి ఎదుట హాజరు పరచనున్నట్లు తెలిపారు. మరో సామాజిక వర్గానికి చెందిన తమ్మిశెట్టి సుజాత ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ కొనసాగుతుందన్నారు. కేసులో విచారణ ముగిసిన తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. దాడుల తర్వాత కొందరు అవగాహన లోపంతో పోలీస్ స్టేషన్‌లో ఉన్నవారిని చూపించాలంటూ రాస్తారోకో చేశారని, అలా చేయడం నేరమన్నారు. లేనిపోని ఆవేశాలకు పోయి అనర్థం కొనితెచ్చుకోవద్దన్నారు. ఇందిరానగర్‌లో ఉద్రిక్త పరిస్థితులు పునరావృతం కాకుండా చూస్తామన్నారు. ఆయన వెంట సీఐ శ్రీనివాసరావు, ఎస్.ఐలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ నాగేశ్వరరావు, సీఐ తదితరులు



మీ కోసం

కరెంటు బిల్లుల చెల్లింపు

కర్లపాలెం :పెదపులుగువారిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బుధవారం విద్యుత్ సిబ్బంది కరెంటు బిల్లులు చెల్లించుకుంటారని విద్యుత్ ఏఈ యల్లావుల కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ బిల్లులు చెల్లించుకుంటామని ప్రస్తుత బిల్లుల తోపాటు పాత బకాయిలు ఉన్నవారు చెల్లించి రసీదు తీసుకోవాలని ఆయన సూచించారు.

రెవెన్యూ గ్రామసభలతో భూసమస్యలు పరిష్కారం



మంతెనవారిపాలెంలో తహసీల్దార్‌కు అర్జీని అందజేస్తున్న రైతు

మంతెనవారిపాలెం(పిట్టలవానిపాలెం): భూసమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ చిన్నం సుధారాణి తెలిపారు. మండలంలోని కొత్తపాలెం, మంతెనవారిపాలెం గ్రామాల్లో మంగళవారం రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని వేర్వేరుగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు భూములకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. సర్వేయర్ శ్రీధర్, ఆర్ఐ స్వప్న, వీఆర్వోలు సిరాజ్, కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ జోష్‌బాబు, కార్యదర్శి డి. కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ



బాపట్ల

నేనే రాజు నేనే మంత్రి	విజయకృష్ణ
లై	అన్నపూర్ణ
ఫిదా	అలంకార్
జయజానకీ నాయక	శ్రీనివాస

ఖాజీపాలెంలో..

జయజానకీ నాయక	విజయలక్ష్మి

కర్లపాలెంలో..

గౌతమీనంద	తిరుమల వెంకటేశ్వర

పిట్టవానిపాలెంలో...

జయజానకీ నాయక	వెంకట్రామా పిక్చర్ ప్యాలెస్



కర్లపాలెంలో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు



ముత్తాయపాలెం హైస్కూల్ రోడ్డులో నిలిచిన వర్షపునీరు

బాపట్లలో భారీ వర్షం

- గృహాల్లోకి చేరిన వర్షపునీరు
- జలశయాలుగా మారిన అంతర్గత రోడ్లు
- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గ్రామీణ ప్రాంత ప్రజలు



రైల్వేస్టేషన్ సమీపంలో నిలిచిన వర్షపు నీరు

బాపట్ల టౌన్/ కర్లపాలెం:

బాపట్లలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని రోడ్లపై నీళ్లు నిలిచి కాలువలను తలపించాయి. మండలంలోని గుడిపూడిలో గృహాల్లోకి, దేవుడి ఆలయాల్లోకి వర్షపునీరు చేరింది. మండలంలోని భర్తిపూడి, పూండ్ల, ఈతేరు, నేరుడుపల్లి, జమ్ములపాలెం, నరసాయపాలెం, మురుకుంటపాడు, ముత్తాయపాలెం, మద్దిబోయినవారిపాలెం, అసోదివారిపాలెం గ్రామాల్లో రోడ్లన్ని జలమయమయ్యాయి. ప్రతి పంచాయతీల్లో రూ. లక్షల సంఖ్యలో నిధులు కేటాయించాం...గ్రామాలను అన్నివిధాల అభివృద్ధి చేశాం అంటూ ఉపన్యాసాలిచ్చే పాలకుల తీరుపై ఆయా ప్రాంతాల్లోని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పట్టణంలోనూ అదే పరిస్థితి..

పట్టణంలోని దేవుడిమాన్యం, విజయలక్ష్మిపురం, ఇస్లాంపేట, భావపురి కాలనీల్లో గతంలో ఏర్పాటు చేసిన రోడ్లు కావడంతో అవి లోతట్టు ప్రాంతానికి చేరి చిన్నపాటి వర్షం పడినా రోడ్లపై నీరు చేరి పురప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతర్గత రోడ్లు, మురికి కాలువలు లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే రోడ్లన్ని డంపింగ్ యార్డులను తలపించేలా మారుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అంబేడ్కర్ సేవాసమాజం ఎన్నిక చెల్లదు

సేవాసమాజం మాజీ అధ్యక్షుడు ముప్పిరి రాజశేఖర్‌బాబు

బాపట్లటౌన్: అంబేడ్కర్ సేవాసమాజం ఎన్నిక నిబంధనలకు విరుద్ధంగా జరిగిందని సేవాసమాజం మాజీ అధ్యక్షుడు ముప్పిరి రాజశేఖర్‌బాబు అన్నారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు. మంగళవారం ముప్పిరి రాజశేఖర్ విలేకరులతో మాట్లాడారు. నూతనకమిటీ ఎన్నిక నిర్వహించేటప్పుడు అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు చేసి వారి పర్యవేక్షణలో నూతన సభ్యులను నమోదు కార్యక్రమం జరిగాల్సి ఉన్నప్పటికీ దౌర్జన్యంగా, అక్రమంగా, ఏకపక్ష ధోరణిలో ఎన్నిక నిర్వహించారన్నారు. నిబంధనలకు ప్రకారం సర్వసభ్య సమావేశం నిర్వహించి కమిటీ సభ్యుల ఆమోదం మేరకు ఎన్నిక నిర్వహించాలని డిమాండ్ చేశారు. సేవాసమాజం సభ్యులు జెట్టిజోసఫ్, చేగూడి బాబురావు, జోగి రాజాబాబు, శీలం రోజన్ బాబు, డాక్టర్ కాగిత వరప్రసాదరావు, అడే చంద్, జోగి జార్జి, చింతా శేఖరరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంబేడ్కర్ సేవాసమాజం మాజీ అధ్యక్షుడు ముప్పిరి రాజశేఖర్‌బాబ

యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యుడిగా సాంబయ్య



కర్లపాలెం: బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల 2017–18 విద్యా సంవత్సరం యాంటీ ర్యాగింగ్ కమిటీలో సభ్యుడిగా తనను నియమించారని పెదగొల్లపాలెం మాజీ సర్పంచి, ఆదర్శ ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి బొమ్మనబోయిన సాంబయ్య తెలిపారు. మంగళవారం కర్లపాలెంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యుడిగా తనను కళాశాల అసోసియేట్ డీన్ ఎ.మణి నియమించారని సాంబయ్య తెలిపారు. ఇప్పటి వరకు వరుసగా 7వసారి యాంటీ ర్యాగింగ్ కమిటీ సభ్యునిగా నియమించారని పేర్కొన్నారు. సాంబయ్యకు ఫోరం బెటర్ బాపట్ల అధ్యక్షుడు పీసీ సాయిబాబు, ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్, రామకృష్ణ సేవాసమితి అధ్యక్షుడు టీవీ సుబ్బారావు, మంతెన దశరధ మహారాజు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎమ్మార్ టీకా



ఎమ్మార్ టీకా వేస్తున్న సిబ్బంది

పిట్టలవానిపాలెం: మండలంలోని ఖాజీపాలెం మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం చందోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎమ్మార్ టీకా వేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి రూతమ్మ మాట్లాడుతూ 9 ఏళ్ల నుంచి 15 ఏళ్ల లోపు వయస్సు గల విద్యార్థులకు ఈటీకాలు వేస్తున్నామని తెలిపారు. మొత్తం 70 మంది విద్యార్థులకు టీకాను అందించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, వెంకటేశ్వర్లు, అనిత, అంగన్‌వాడీ కార్యకర్తలు వనలక్ష్మి, శివజనార్ధనమ్మ తదితరులు ఉన్నారు.

ఘనంగా మెగాస్టార్ పుట్టినరోజు వేడుకలు



కర్లపాలెం: కేంద్ర మాజీ మంత్రి, సినీహీరో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు మంగళవారం కర్లపాలెంలో ఘనంగా నిర్వహించారు. చిరంజీవి యూత్ సభ్యుడు ఆకుల వెంకట నారాయణ ఆధ్వర్యంలో కర్లపాలెం ఐలాండ్ సెంటర్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం అభిమానులు కర్లపాలెంలోని ప్రజా వైద్యశాలలో, శ్రీ వెంకటేశ్వర నర్సింగ్ హోంలో రోగులకు యాపిల్, బత్తాయి పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో అభిమానులు జిడుగు రాకేష్, ఫణికుమార్, గోపీకృష్ణ, శ్రీకాంత్, గోపి పాల్గొన్నారు.

బాపట్ల: మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు చిరంజీవి యువత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. యువత జిల్లా సహాయ కార్యదర్శి విష్ణుమొలకల చంద్రమోహన్ తొలుత ఆంజనేయ స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం ఏరియా వైద్యశాలలో పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పట్టణ చిరంజీవి యువత అధ్యక్షుడు సాంబచెన్నకేశవులు, ప్రధాన కార్యదర్శి జ్యూస్ శ్రీను, ఉపాధ్యక్షుడు జోగి విట్సన్‌పాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ జ్యూస్ చంద్, వర్కింగ్ సెక్రటరి సంగీత ఏసోబు అభిమానులు ఉన్నారు.

పశుబీమా పథకానికి మంగళం!

- రెండేళ్లుగా అమలు కాని వైనం
- ఆర్థికంగా నష్టపోతున్న పెంపకందారులు

పిట్టలవానిపాలెం:

టీడీపీ ప్రభుత్వం పశు బీమా పథకాన్ని పునరుద్ధరించడంలో మీనమేషాలు లెక్కిస్తోంది. జీవాలు మృత్యువాత సమయంలో ఎంతో ఆసరాగా ఉండే ఈపథకాన్ని ఆర్థికభారం నెపంతో పక్కన పెట్టేసింది. దీంతో వాటి పెంపకందారులు ఆర్థికంగా నష్టపోతున్నారు.

గతంలో పథకం ఇలా..

నాలుగునెలల నుంచి ఏడాది వయస్సు ఉన్న గొర్రె పిల్లలకు గొర్రె పెంపకందారి రూ.50 చొప్పున చెల్లిస్తే ప్రభుత్వం మరో రూ.70 లు కలిపి మొత్తంగా రూ.120లు ప్రీమియం చెల్లించేది. తద్వారా ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి గొర్రె పిల్ల చనిపోతే ఒక్కో గొర్రెపిల్లకు పరిహారంగా రూ.1500 బీమా కంపెనీ అందజేస్తుంది. ఏడాది దాటిన గొర్రె నుంచి ఏడేళ్ల మధ్య వయస్సు ఉన్న గొర్రెకు రూ.240 ప్రీమియం చెల్లించాలి. రైతు వాటాగా రూ.100లు చెల్లిస్తే, ప్రభుత్వ వాటాగా రూ.140 బీమా కంపెనీకి చెల్లిస్తుంది. ఏదైనా ప్రమాదం వల్ల గొర్రె చనిపోతే రైతుకు రూ.3 వేలు పరిహారం కంపెనీ చెల్లిస్తుంది.



మేత మేస్తున్న గొర్రెలు

నిర్వీర్యమైన పథకం..

గొర్రెల పెంపకందారులకు ఎంతగానో ఉపయోగపడే బీమా పథకాన్ని తెలుగుదేశం ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బీమాలను ప్రభుత్వం ప్రోత్సహించకుండా అటకెక్కించడం ఎంతవరకు సమంజసమని గొర్రెల పెంపకందారులు ప్రశ్నిస్తున్నారు. రెండేళ్లుగా బీమా పథకం అమలు కాకపోవడంతో ఆర్థికంగా కుంగిపోతున్నామని పశుపోషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గొర్రెల బీమా అమలు చేయాలి



గొర్రెల బీమా అమలు చేస్తే వాటి పెంపకందారులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. వ్యాధులతో మృత్యువాత పడుతున్న సమయంలో గొర్రెల పెంపకందారులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు.

–రావి సాంబిరెడ్డి

ప్రస్తుతం బీమా లేదు



ప్రస్తుతం గొర్రెల బీమా అమలులో లేదు. గతంలో బీమా సౌకర్యం ఉండేది. ప్రభుత్వం నుంచి ఎలాంట ఉత్తర్వులు అందలేదు.

–వనజాలక్ష్మి
(పశువైద్యాధికారిణి పీవీపాలెం)

నాణ్యమైన విద్యాబోధనే లక్ష్యం

పిట్టలవానిపాలెం : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యమని ఎంఈవో వి. వెంకటేశ్వరరావు అన్నారు. మండల విద్యావనరుల కేంద్రంలో మంగళవారం ఉపాధ్యాయులకు టెలికాన్ఫరెన్సును రెండోరోజు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో కనీస సామర్థ్యం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ అసిస్టెంట్ ఎఎంవో మోజెస్ డీఎల్ఎంటి అనిల్, సీఆర్పీలు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

కంది సాగుతో అదనపు ఆదాయం



రైతుకు కంది విత్తనాలు అందజేస్తున్న ఏవో వాసంతి

యాజలి(కర్లపాలెం): పొలం గట్లపై కంది సాగు చేయటం వలన రైతులకు అదనపు ఆదాయం వస్తుందని ఏవో జె.వాసంతి తెలిపారు. యాజలి, దుండివారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాలు జరిగాయి. ఏవో వాసంతి మాట్లాడుతూ సాగు చేసే కౌలు రైతులు పొలం యజమానుల నుంచి ఆధార్‌కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాల జిరాక్స్‌లు తీసుకుని కౌలు ధ్రువీకరణ పత్రాల కోసం అర్జీ పెట్టుకోవాలని సూచించారు. ఖరీఫ్ సాగుకు గ్రామాల్లోని రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు సస్యరక్షణ పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవోలు సృజనకుమారి, సాయి, ధృవకుమార్, రైతులు పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

కర్లపాలెం: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని ఏపీసీపీఎస్ఈఏ ప్రధాన కార్యదర్శి డి.మురళీ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఎంపీడీవో ప్రశాంతి మిలియన్ మార్చ్ గోడపత్రికలను ఆవిష్కరించారు. మురళీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఉద్యోగుల సంఘం సెప్టెంబర్ ఒకటిన విజయవాడలో చేపట్టనున్న మిలియన్ మార్చ్‌కు ఉద్యోగులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీసీపీ ఎస్ఈఏ నాయకులు సురేష్, సంతోష్, వెంకటనారాయణ, ప్రసాద్, ఇమ్మానియేలు పాల్గొన్నారు.



మిలియన్ మార్చ్ గోడపత్రికలను ఆవిష్కరించిన ఎంపీడీవో ప్రశాంతి, ఉద్యోగులు

బ్యాంకు ఉద్యోగుల సమ్మె

బాపట్ల: సమస్యలు పరిష్కరించాలంటూ బ్యాంక్ ఉద్యోగులు మంగళవారం పట్టణంలో సమ్మె నిర్వహించారు. బాపట్ల స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి సీహెచ్. నారాయణ మాట్లాడుతూ బ్యాంకుల విలీన ప్రతిపాదనలు ఉపసంహరించుకోవాలని, ఉద్దేశపూర్వక రుణ ఎగవేతదారులను నేరస్తులుగా ప్రకటించాలన్నారు. ఎన్‌పీఏల వసూళ్లకు పార్లమెంటరీ కమిటీ సూచించిన సిఫార్సును అమలు చేయాలని డిమాండ్ చేశారు. బ్యాంక్ అకౌంటెంట్ శివనాగేశ్వరరావు, ఫీల్డ్ అఫీసర్ అన్నప్ప, సిబ్బంది డి. శ్రీనివాసరావు, యలమంద, దగ్గుమల్లి శ్యామ్యూల్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బాపట్ల స్టేట్ బ్యాంకు ఉద్యోగ సంఘం నాయకులు సీహెచ్. నారాయణ

ఆర్యవైశ్య కార్పొరేషన్ విధి విధానాలు ప్రకటించాలి

చెరుకుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించటం ఎంతో అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కమిటీ సభ్యులు కొత్తమాసు సాంబశివరావు అన్నారు. స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ఆర్యవైశ్యుల కోసం కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయటం ద్వారా ఆర్యవైశ్యులు మరింత అభివృద్ధి చెందేం దుకు దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కార్పొరేషన్ విధి విధానాలను వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు. జిల్లా వాసవి సేవా దళ్ కమిటీ సభ్యులు వెంకట సుబ్రమణ్యం, వాసు, శ్రీనివాసరావు, వెంకట రమణ, బాబు రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొబ్బరిచిప్పల హక్కులకు వేలం

చందోలు(పిట్టలవానిపాలెం): మండలంలోని చందోలు బండ్లమ్మ దేవాలయంలో కొబ్బరిచిప్పలు పోగు చేసుకునే హక్కుకు బహిరంగ వేలాన్ని బుధవారం నిర్వహించనున్నారు. 2017–18 సంవత్సరానికి ఈ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంఈఎస్‌వర్మ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. దేవాలయ ఆవరణలో బుధవారం ఉదయం10 గంటలకు దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఉత్తర్వుల మేరకు బహిరంగ వేలం జరుగుతుందని తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు రూ.2 వేలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణానికి మేలు

– కోట వెంకటేశ్వరరెడ్డి

బాపట్ల: వినాయకచవితిని పురస్కరించుకుని పర్యావరణానికి ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా ప్రతి ఒక్కరు మట్టివిగ్రహాలనే వాడాలని ఘంటసాల చైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మట్టివిగ్రహాలను వాడండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ మంగళవారం మండలంలోని వెదుళ్లపల్లి, బేతపూడి గ్రామంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్, కొబ్బరిపీచుతో తయారు చేసిన విగ్రహాలను వాడటం వలన జలకాలుష్యం, వాతావరణ కాలుష్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల చైతన్య వేదిక సభ్యులు కోట ఝాన్సీ, బడుగు నాగేశ్వరరావు, సాయి కిరణ్‌శర్మలు ఉన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన



బ్లీచింగ్ చల్లుతున్న సిబ్బంది

కప్పలవారిపాలెం(పిట్టలవానిపాలెం): మండలంలోని ఖాజీపాలెం శివారు కప్పలవారిపాలెం గ్రామంలో అధికారులు మంగళవారం పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. 'మంచం పట్టిన పల్లెలు' శీర్షికతో ఈనెల 21 వతేదీన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పంధించారు. ప్రధాన రహదారి పక్కన మురుగునీరు తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఈకార్యక్రమంలో గ్రామ కార్యదర్శి ఆంజనేయప్రసాద్, ఈవోపీఆర్డీ వి. సుజాత పంచాయతీ సిబ్బందితో మురుగును తొలగించి బ్లీచింగ్ చల్లించారు.

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	-3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు	-15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు	-25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు	-10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	- 250 ఖాళీ
వసంతోత్సవం	-200 ఖాళీ
ఆర్జిత బ్రహ్మోత్సవం	-230 ఖాళీ

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం

జీజీహెచ్ వైద్యసేవలు



10వ నంబరు గది–గుండెజబ్బులు
20వ నంబరు గది–మూత్రపిండ వ్యాధులు
26వ నంబరు గది– యూరాలజీ
4వ నంబరు గది– ఎక్సరే పరీక్షలు
24వ నంబరు గది–రక్తపరీక్షలు
12వ నంబరు గది– అల్ట్రాసౌండ్ పరీక్షలు
2 వ నంబరు గది–ఓపీ(ఉదయం 8–11.30 గంటలవరకు)

బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అవుట్‌పేషెంట్ విభాగంలో వైద్య సేవలు లభిస్తాయి.

–గుంటూరు మెడికల్

ఆర్టీసీ బస్సుల్లో సీట్ల ఖాళీలు



గుంటూరు నుంచి బెంగళూరు (లగ్జరీ) సాయంత్రం 6.00గంటలు .సీట్లు 30 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 9.45 గంటలు. సీట్లు 0 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (ఇంద్ర) రాత్రి 8.15 గంటలు.సీట్లు 31 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు. (గరుడ) రాత్రి 10.45 గంటలు. సీట్లు 41 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 10.45 గంటలు .సీట్లు 30 ఖాళీ.
గుంటూరు నుంచి హైదరాబాద్‌కు (అమరావతి స్కానియా) రాత్రి 11.15 గంటలు. సీట్లు 41 ఖాళీ.
గుంటూరు నుంచి చెన్నై (లగ్జరీ) రాత్రి 8.30 గంటలు.సీట్లు 41 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) రాత్రి 10.30 గంటలు.సీట్లు 34 ఖాళీ.
గుంటూరు నుంచి విశాఖపట్నం (లగ్జరీ) సాయంత్రం 6.45 గంటలు.సీట్లు31 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 34 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 9.45 గంటలు.సీట్లు 34 ఖాళీ.
గుంటూరు నుంచి తిరుపతి (లగ్జరీ) రాత్రి 10.15 గంటలు. సీట్లు 31 ఖాళీ.

–పాతగుంటూరు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళ వారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	08.25	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.30	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	18.40	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	15.30	బుధవారం మినహా అన్ని రోజులు

దుర్గగుడి సమాచారం

- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్ర హోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయం మూస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

నిమ్మకాయల ధరలు

తెనాలి టౌన్ :తెనాలి మార్కెట్‌లో మంగళవారం టిక్కి నిమ్మకాయల కనిష్ట ధర రూ.1,350, గరిష్ట ధర రూ.1,950, మోడల్ ధర రూ.1,700 పలికింది.

పసుపు ధరలు

దుగ్గిరాల :స్థానిక పసుపు యార్డులో మంగళవారం 285 బస్తాలు పోతలు పోశారు. సరుకు కనిష్ట ధర రూ.5,500. గరిష్ట ధర రూ.6,812. మోడల్ ధర రూ.6,812 పలికింది. కాయ కనిష్ట ధర రూ.2,300. గరిష్ట ధర రూ.7,000. మోడల్ ధర రూ.6,850 పలికింది.

సాగునీటి సమాచారం

దుగ్గిరాల : కృష్ణా పశ్చిమ ప్రధాన కాలువకు సీతానగరం వద్ద మంగళవారం 6,522 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు. కొమ్మమూరు కాల్వకు 2,980 క్యూసెక్కులు, బ్యాంక్ కెనాల్ కాల్వకు 1,500, తూర్పు కాల్వకు 594, పశ్చిమ కాల్వకు 285, నిజాంపట్నం కాలువకు 493, హై లెవల్ చానల్‌కు 300 క్యూసెక్కుల విడుదల చేశారు.

సాగర్ నీటిమట్టం వివరాలు

విజయపురిసౌత్ :నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం మంగళవారం 500.20 అడుగుల వద్ద ఉంది. ఇది 115.6264టీఎంసీలకు సమానం సాగర్ జలాశయం నుంచి ఎస్ఎల్‌బీసీకి 362.00, లాసెస్ 147 క్యూసెక్కుల విడుదలవుతుంది. దీంతో సాగర్ జలాశయానికి మొత్తం అవుట్‌ఫ్లోగా 509 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది. శ్రీశైలం నుండి సాగర్ జలాశయానికి వచ్చే నీటి చేరిక పూర్తిగా నిలిచిపోయింది. శ్రీశైలం జలాశయ నీటి మట్టం 781.90 అడుగుల వద్ద ఉంది. ఇది 21.0970 టీఎంసీలకు సమానం.

కూరగాయల ధరలు



గుంటూరులోని ఎన్టీఆర్ రైతుబజారులో నిన్నటి ధరలు (రూ.)

టమాట	48	దోస	10
ముకాయ	28	సొర	8
బెండ	20	పొట్ల	14
మిర్చి	20	పెద్ద చిక్కుళ్ళు	32
కాకర	23	చామ	28
బీర	18	బీట్‌రూట్	24
క్యాబేజి	22	కీర	20
క్యారెట్	58	ఫ్రెంచిబీన్స్	60
దొండ	28	క్యాప్సికం	45
బంగాళదుంప	16	అల్లం	70
ఉల్లిపాయలు	30		-
గోరుచిక్కుళ్లు	25		

కొరిటెపాడు(గుంటూరు)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	94, 102, 113
చికెన్ విత్ స్కిన్	182
చికెన్ స్కిన్‌లెస్	192

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
35.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

స్తంభాన్ని బైక్ ఢీకొని ఇద్దరు విద్యార్థుల మృతి

అచ్చంపేట (పెదకూరపాడు) :

రోడ్డు మలుపులో ఏర్పాటు చేసిన సిగ్నల్ పోల్‌ని ఢీకొని ఇద్దరు గురుకుల కళాశాల విద్యార్థులు మృతి చెందిన ఘటన అచ్చంపేట – వేల్పూరు గ్రామాల మధ్య మంగళవారం చోటు చేసుకుంది.

అచ్చంపేట – వేల్పూరు గ్రామాల మధ్య ఘటన




ప్రమాద స్థలిలో పడి ఉన్న మల్లాబత్తిన అనిల్, చందా ఆదినారాయణ మృతదేహాలు

వివరాలిలా ఉన్నాయి. అచ్చంపేట నుంచి బైక్‌పై ఇద్దరు యువకులు వేగంగా వెళ్తూ అచ్చంపేట దాటిన తరువాత వచ్చే మలుపులో ఏర్పాటు చేసిన సిగ్నల్ పోల్‌ని ఢీకొట్టి పక్కన కందకంలో పడి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట పోలీస్ సిబ్బంది, తహసీల్దారు ఎ.సాంబశివరావు, సత్తెనపల్లి సీఐ బి.కోటేశ్వరరావు ఘటనా స్థలానికి వెళ్లారు. అక్కడ లభించిన సెల్ ఫోను ద్వారా మృతుల వివరాలు తెలుసుకున్నారు. స్థానిక గురుకుల కళాశాలలో ఇద్దరూ ఫస్టియర్ ఇంటర్ ఎంపీసీ, ఇంగ్లిష్ మీడియంలో చదువుతున్నారు. వారిలో మల్లాబత్తిన అనిల్ (17) అనే విద్యార్థి బొల్లాపల్లి మండలం రెవిడిచర్ల గ్రామానికి చెందినవాడు. రెండో విద్యార్థి చందా ఆదినారాయణ (16) ది బెల్లంకొండ మండలం ఎమ్మాజీగూడెం గ్రామం. ఈ ఏడాది కౌన్సెలింగ్‌లో వీరికి స్థానిక గురుకుల కళాశాలలో సీటు లభించింది.



ఘటనా స్థలిలో పడి ఉన్న బైక్

మధ్యాహ్నం వరకు కళాశాలలోనే..

చందా అనిల్ సోమవారం తన స్వగ్రామమైన ఎమ్మాజీగూడేనికి వెళ్లాడు. మంగళవారం ఉదయం బైక్‌పై కళాశాలకు వచ్చి మధ్యాహ్నం వరకు ఉన్నాడు. హాస్టల్‌లో భోజనం చేసి తిరిగి వెళుతూ మల్లాబత్తిన అనిల్‌ను బైక్‌పై ఎక్కించుకుని వెళ్లాడు. ఈ క్రమంలోనే అచ్చంపేట దాటాక మలుపులో సిగ్నల్ పోల్‌ని ఢీకొట్టారు. ఇద్దరూ 5, 6 అడుగుల దూరంలో రోడ్డు పక్క కందకంలో పడ్డారు. అక్కడికక్కడే మృతి చెందారు. వారికి మరో 10 అడుగుల దూరంలో బైక్ పడి ఉంది. అయితే వారు ఎక్కడికి వెళ్తున్నారు.. ఎందుకు వెళ్తున్నారని తెలియరాలేదు. సత్తెనపల్లి సీఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి తరలించారు.

విద్యుదాఘాతానికి ప్రైవేట్ లైన్‌మన్ మృతి

ఎల్‌సీ తీసుకున్న స్తంభం కాకుండా వేరొకటి ఎక్కడంతో ఘటన

వినుకొండ టౌన్ : తీగలను రిపేరు చేసేందుకు కరెంట్ స్తంభంపైకి ఎక్కి విద్యుదాఘాతానికి గురై ఓ ప్రయివేట్ లైన్‌మన్ మృతి చెందిన ఘటన మంగళవారం జరిగింది. ఈ ఘటనలో స్థానిక గుంటి ఆంజనేయస్వామి గుడి సమీపంలో నివాసం ఉంటున్న ప్రయివేట్ లైన్‌మన్ నుసుము వెంకటేశ్వర్లు (28) మృతి చెందాడు. పట్టణంలోని వెన్నపూస వాగు సమీపంలోని ప్రయివేట్ విద్యా సంస్థల వద్ద ఉన్న విద్యుత్ లైన్ బ్రేక్ డౌన్ కావడంతో దానిని పునరుద్ధరించేందుకు ప్రయివేట్ లైన్‌మన్‌లు వెళ్లారు. అక్కడ పక్కనే రెండు వేర్వేరు లైన్లకు సంబంధించిన కరెంట్ పోల్స్ ఉన్నాయి. ఎల్‌సీ (లైన్ క్లియరెన్స్) తీసుకున్న స్థంభాన్ని ఎక్కాల్సిన వెంకటేశ్వర్లు గమనించ కుండా వేరొక పోల్ ఎక్కాడు. దీన్ని గమనించిన మరో లైన్‌మన్ వెంటనే దిగాలని సూచిస్తుండగానే విద్యుత్ షాక్‌కు గురై పైనుంచి కింద పడిపోయాడు. తలకు బలమైన గాయాలు కావడంతో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. తమ కళ్ళముందే సహచరుడు మృతి చెందడంతో మిగిలిన లైన్‌మన్లు బోరున విలపించారు. ప్రకాశం జిల్లా కొమరోలు మండలం రాజుపాలెం నుంచి ఇక్కడ బంధువులు ఉన్నారని బతుకు దెరువు కోసం 8 ఏళ్ళ క్రితం వెంకటేశ్వర్లు పట్టణానికి వచ్చాడని వారు చెప్పారు. మూడేళ్ల క్రితమే వివాహం జరిగిందని చెబుతూ బావురుమన్నారు. విషయం తెలుసుకున్న మృతుడి భార్య జ్యోతి ఆసుపత్రి వద్దకు వచ్చి మృతదేహం వద్ద విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. తల్లితండ్రిలేని తనను సోదరులు పెంచి పెళ్లి చేశారని, మీరు లేకపోతే తాను ఎలా బతకాలంటూ రోదించింది. వీరికి ఆరు నెలల కుమారుడు విష్ణు ఉన్నాడు. ఆసుపత్రి వద్ద గుమ్మికూడిన వారు బాలుడిని చూసి కన్నీటిపర్యంతమయ్యారు. వెంకటేశ్వర్లు మృతి చెందాడన్న వార్త తెలుసుకున్న ఆంజనేయస్వామి బజారు వాసులు ఆసుపత్రి వద్దకు భారీగా తరలి వచ్చారు.



మృతదేహం వద్ద విలపిస్తున్న భార్య

వివాహేతర సంబంధమే హత్యకు కారణం

పెనుమాకలో హత్య కేసులో ప్రియుడు, ప్రియురాలి అరెస్ట్

తాడేపల్లి రూరల్ (మంగళగిరి) :

తాడేపల్లి మండల పరిధిలోని పెనుమాకలో పచ్చటి పంట పొలాల మధ్య జరిగిన రైతు హత్యకు వివాహేతర సంబంధమే కారణమని మంగళగిరి నార్త్ జోన్ డీఎస్పీ రామాంజనేయులు మంగళవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తుళ్ళూరు మండలం మందడం గ్రామానికి చెందిన రాణికి, మంగళగిరి మండలం కృష్ణాయపాలెంకు చెందిన బుల్లా రవితో 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. అయితే రాణి కృష్ణాయపాలెంకు చెందిన దూరా కిరణ్‌తో వివాహేతర సంబంధం ఏర్పరుచుకుంది. భర్త, బంధువులు పలుసార్లు మందలించడంతో ఎలాగైనా రవిని అడ్డు తొలగించుకోవాలని ప్రణాళిక రూపొందించింది. అందులో భాగంగా పొలంలో పనికి వెళ్తున్న రవితో కలిసి రాణి వచ్చింది. రవి పనిలో నిమగ్నమై ఉండగా, ప్రియుడితో ఫోనులో మాట్లాడి పొలానికి పిలిపించుకుంది. రవి చెవిటి, మూగవాడు కావడంతో కిరణ్ రాకను గమనించలేదు. రవి బెండకాయలు కోస్తుండగా ఎంతసేపటికి భార్య రాకపోవడంతో బయటకు వచ్చి చూశాడు. భార్యతోపాటు కిరణ్ ఉండడం గమనించాడు. దీంతో భర్త తనను చూశాడని, ఇంటికెళ్లాక దూషిస్తాడని ప్రియుడి దగ్గర రాణి వాపోయింది. దీంతో రవిని బెండ తోటలోకి లాక్కెళ్ళి రాయితో తల మీద కొట్టారు. రవి కాళ్ళు రాణి పట్టుకోగా తల మీద రాయితో కిరణ్ కొట్టాడు. దీంతో రవి అక్కడికక్కడే మృతి చెందినట్లు డీఎస్పీ రామాంజనేయులు వివరించారు. మంగళగిరి రూరల్ సీఐ మధుసూదనరావు, తాడేపల్లి ఎస్సై ప్రతాప్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా, హత్య మేమే చేశామంటూ 21వ తేదీన ఆర్‌ఐ వద్ద నిందితులు లొంగిపోయినట్లు సీఐ తెలిపారు. వీరిద్దరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండుకు పంపినట్లు ఆయన చెప్పారు.



హత్యకు కారణమైన రాణి, కిరణ్‌లను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ రామాంజనేయులు

భార్యపై కిరోసిన్ పోసి నిప్పంటించిన వ్యక్తి

- చికిత్స పొందుతూ మృతి
- భర్తను అరెస్ట్ చేసిన పోలీసులు

చెరుకుపల్లి (రేపల్లె) : ఒంటిపై భర్త కిరోసిన్ పోసి నిప్పంటించడంతో ఓ మహిళ మృత్యువుతో పోరాడి మంగళవారం మధ్యాహ్నం మృతి చెందిన ఘటన మండలంలోని అనగానివారిపాలెంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నడింపల్లి పంచాయతీ పరిధిలోని అనగానివారిపాలెం గ్రామానికి చెందిన ఈవూరి రాధ (28), ఈవూరి కోటేశ్వరరావు దంపతులు జీవిస్తున్నారు. రాధ అంగన్‌వాడీ కార్యకర్తగా పని చేస్తోంది. ఈ నెల 16న రాధపై ఆమె భర్త కిరోసిన్ పోసి నిప్పంటించాడు. దీంతో మంటలు అంటుకోవటంతో రాధ కేకలు విన్న స్థానికులు ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాధ మంగళవారం మృతి చెందింది. కాగా, ఈ నెల 17న రాధ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు సోమవారమే కోటేశ్వరరావును అరెస్ట్ చేసినట్లు ఎస్సై జి.రాజేశ్వరరావు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

సెక్రటేరియట్, హెచ్‌వోడీ భవన నిర్మాణాలపై వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ షణ్మోహన్

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : అమరావతి రాజధాని నగరంలోని ప్రభుత్వ కాంప్లెక్స్ మాస్టర్ ప్లాన్‌లో భాగమైన సెక్రటేరియట్, హెచ్‌వోడీలకు అవసరమైన భవన నిర్మాణాలపై మంగళవారం ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో వర్క్‌షాప్ జరిగింది. సీఆర్‌డీఏ కమిషనర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్‌షాప్‌లో 31 డిపార్ట్‌మెంట్‌లు, 98 హెచ్‌వోడీల ప్రతినిధులు పాల్గొని తమతమ అవసరాలను వివరించారు. మాస్టర్ ఆర్కిటెక్ట్ నార్మన్ ఫాస్టర్ ప్లస్ పార్టనర్స్ ప్రతినిధులు, మాస్టర్ ఆర్కిటెక్ట్‌కు లోకల్ కొలాబరేటింగ్ ఆర్కిటెక్ట్ అయిన జెనిసెస్ ప్రతినిధులు, అదనపు కమిషనర్ సగిలి షణ్మోహన్ ఇతర అధికారులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. గత నెలలో జీఏడీ నుంచి ఆయా విభాగాల అవసరాల గురించి అందిన సమాచారం ఆధారంగా ఆయా శాఖల అవసరాలపై చర్చించారు. చాంబర్స్ ఎలా ఉండాలి, ఎన్ని భవనాలు అవసరమవుతాయి, ఎన్ని ఫ్లోర్లలో నిర్మాణాలు చేయాలన్న అంశంపై సవివరంగా చర్చించారు. దాదాపు 30 లక్షల చదరపు అడుగుల నిర్మాణాల తుది డిజైన్లను ఈ వర్క్‌షాప్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రూపొందించనున్నారు. చర్చించిన డేటా ఆధారంగా డిజైన్ ఎలా ఉండాలనేది నార్మన్ ఫాస్టర్ ప్లస్ పార్టనర్స్ ఒక అవగాహనకు వస్తారని కమిషనర్ తెలిపారు. వర్క్‌షాప్‌లో చర్చించిన అంశాల ద్వారా ఖరారు చేసిన ఫైనల్ డేటా ప్రకారం తుది డిజైన్లు రూపొందిస్తారని చెప్పారు.

నేత్రపర్వం కూచిపూడి వైభవం

బాల నర్తకీమణులకు నృత్యదీపిక అవార్డ్స్ ప్రదానం



నృత్య ప్రదర్శన

విజయవాడ కల్చరల్ : చిన్నారులు ప్రదర్శించిన అనేక కూచిపూడి అంశాలు నేత్రపర్వంగా సాగాయి. శ్రీవాగ్దేవి కూచిపూడి నృత్యాలయ, ఎస్‌ఫైన్ ఆర్ట్స్ సెంటర్ సంస్థలు సంయుక్తంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాలలో మంగళవారం నృత్యాజంలి, నత్యదీపక పురస్కారాల కార్యక్రమం నిర్వహించాయి. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులు ప్రదర్శించిన అంశాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాలను ప్రారంభించిన కూచిపూడి నాట్యాచార్యుడు వేదాంతం రాధేశ్యామ్ మాట్లాడుతూ కూచిపూడి నాట్యవైభవం దశదిశలా సాగుతోందన్నారు. కూచిపూడి కళాపీఠం అధ్యాపకుడు నాట్యాచార్య డాక్టర్ చింతారవి బాలకృష్ణ కూచిపూడి నాట్య సంప్రదాయం అంశంగా ప్రసంగించారు. పారిశ్రామికవేత్త కోగంటి సత్యం ప్రతినెలా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సప్పా శివకుమార్ బృందాన్ని అభినందించారు.

బాలలకు నృత్య దీపిక అవార్డుల ప్రదానం

సత్కార కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన చిన్నారులను నృత్య దీపిక అవార్డులతో సత్కరించారు. తాడిపర్తి నాగతేజస్వి, కె.రేష్మితా అపూర్వ (అమలాపురం), మునగాల యశ్వంత లక్ష్మి (మంగళగిరి), తడవర్తి కుసుమిత (విజయనగరం), మాంబళ్ల ధన్యశ్రీ, ఆళ్ల శ్రీసాయిలాస్య, మాదిరెడ్డి నాగసాయి త్రిష (విజయవాడ)కు నృత్య దీపిక అవార్డులను అందించారు. కార్యక్రమాలను శ్రీవాగ్దేవీ కూచిపూడి నృత్యాలయ నిర్వాహకులు సప్పా శివకుమార్, హైదరాబాద్ చెందిన ఎం.సురేంద్రనాథ్ పర్యవేక్షించారు.



అవార్డులు అందుకుంటున్న కళాకారులు

తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో గ్రామీణ వైద్యులకు శిక్షణ తరగతులు (ఫైల్)



రాజన్న కల..

పల్లె వైద్యం కళకళ!

ప్రథమ చికిత్స సైతం అందక ఎందరో అభాగ్యుల ప్రాణాలు అనంతవాయువుల్లో కలిసిన హృదయవిధారక సంఘటనలు మారుమూల పల్లెల్లో ఎన్నో.. స్వాతంత్ర్య భారతంలో నేటికీ అందరికీ వైద్యం అందని ద్రాక్ష అనే వాస్తవం గుండెను పిండే చేదునిజం. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తన పాలనలో ఈ దుస్థితికి చికిత్స చేయాలని సంకల్పించారు. గ్రామీణ వైద్యులకు శిక్షణనిచ్చి వారి సేవలను విస్తృతం చేయాలని ప్రణాళిక రూపకల్పన చేశారు. ఆ మహానేత మరణంతో ఆ పథకానికి బ్రేక్‌పడింది. మళ్లీ ఇన్నేళ్లకు గ్రామీణ వైద్యుల సంఘటిత పోరాటంతో పాలకుల్లో కదలికవచ్చింది.

తెనాలి : గ్రామీణ వైద్యులకు శాస్త్రీయ శిక్షణనిచ్చి సామాజిక వైద్య సహాయకులు (కమ్యూనిటీ పారామెడిక్స్)గా తీర్చిదిద్దే కార్యక్రమం కొనసాగింపునకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆర్ఎంపీ/పీఎంపీ సంఘ నాయకులతో సోమవారం సచివాలయంలో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుముఖతను వ్యక్తం చేశారు. ఆర్ఎంపీ/పీఎంపీలకు శిక్షణనివ్వటం, కొంతకాలం ప్రభుత్వ ఆస్పత్రుల్లో, చంద్రన్న సంచార వైద్య వాహనాల్లో పనిచేసిన

గ్రామీణ వైద్యుల శిక్షణకు ప్రభుత్వ అంగీకారం

- సిరెంజి డౌన్ సమ్మె హెచ్చరికతో నిర్ణయం
- కార్యరూపం దాల్చనున్న నాటి వైఎస్ పథకం

మీదట పరీక్షలు జరిపి సర్టిఫికెట్‌ను ఇచ్చేందుకు అంగీకారం కుదిరింది. జీవో జారీకి సన్నాహాలు చేస్తున్నట్టు స్వయంగా వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటించారు. దీంతో గ్రామీణవైద్యుల ఆందోళనకు ఫలితం లభించినట్టయింది. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ పథకం కార్యరూపం దాల్చనుంది.

దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి కలల రూపం

వైద్య కళాశాలల విద్యార్థుల ఆందోళనకు తలొగ్గిన ప్రభుత్వం ఆర్ఎంపీల పరీక్షల నిర్వహణను ఏనాడో నిలిపివేసింది. దీంతో కొత్తగా ఆర్ఎంపీల గుర్తింపునకు అవకాశం లేకుండాపోయింది. ఆధునిక వైద్యులు తొంగిచూడని మారుమూల ప్రాంతాలు, గ్రామాల్లో పేదలు ఆధారపడేది గ్రామీణ వైద్యులపైనే. ప్రభుత్వ వైద్యులు పల్లెల ముఖం చూడకుండా, గ్రామీణ వైద్యులకు చెక్ పెడితే, పేదలకు కనీస వైద్యం ఎలాగన్న ప్రశ్నకు జవాబే 'కమ్యూనిటీ పారామెడిక్స్' వ్యవస్థకు నాంది. గ్రామాల్లో కమ్యూనిటీ పారామెడిక్స్‌ను తేవాలన్న ఉద్దేశంతో 2008లో ఈ పథకానికి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రూపకల్పన చేశారు.

ప్రతి వెయ్యి మందికి ఒక వైద్యుడు ఆశయంతో..

ఉమ్మడి రాష్ట్రంలో పీఎంపీ/ఆర్ఎంపీలు లక్షకు పైగా ఉన్నారు. వీరిలో 51 వేల మందిని గుర్తించి వెయ్యి గంటల శిక్షణను ఏడాదిలో పూర్తిచేయాలని నిర్ణయించారు. పాఠ్యాంశాల బోధన, ప్రభుత్వ ఆస్పత్రుల్లో శిక్షణ, 100 గంటలు 104లో అనుభవం కల్పించాక అర్హత పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణుల వారి సేవలను 2012–13 నుంచి అధికారికంగా స్వీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వారిని డాక్టర్లుగా కాకుండా 'కమ్యూనిటీ పారామెడిక్స్' (సామాజిక వైద్య సహాయకులు)గా వ్యవహరించాలని నిర్దేశించింది. వీరి గుర్తింపు కారణంగా ప్రతి వెయ్యి జనాభాకు కనీసం ఒక వైద్యుడు ఉండాలన్న ఆశయం నెరవేరుతుంది.

డాక్టర్ వైఎస్సార్ మరణంతో బ్రేక్

వైద్యవిధాన పరిషత్, హెచ్ఎంఆర్ఐతో కలిసి ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డు 2009–10లో తొలి దశలో 22 శిక్షణ కేంద్రాలు ఆరంభించింది. 56 వేల దరఖాస్తులు రావటంతో వీటిని 37కు పెంచారు. డాక్టర్ బ్రహ్మారెడ్డి తెలుగులో పాఠ్యపుస్తకాలు తెచ్చారు. ఇటలీ, బ్రిటన్ నుంచి తెప్పించిన కృత్రిమ దేహాలతో శరీర నిర్మాణ పాఠాలు, సీడీలు, ప్రొజెక్టర్ ఉపయోగించి, 2011 సెప్టెంబరుకు 48,600 మందికి శిక్షణనిచ్చారు. కేటాయించిన బడ్జెట్లో రూ.6.50 కోట్లు విడుదలయింది. ఇంతటి ఉదాత్తమైన పథకానికి డాక్టర్ వైఎస్ మరణంతో బ్రేక్ పడింది. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చొరవతో రంగంపైకి వచ్చిన ఈ విధానాన్ని, ఆయన ప్రవేశపెట్టిన పలు ఇతర పథకాల్లాగే అసంపూర్తిగా నిలిపివేశారు. వేలాది మందికిపైగా శిక్షణనిచ్చినా అర్హత పరీక్షపై వైఎస్ తర్వాతి పాలకులు పట్టించుకోలేదు.

'సిరెంజ్ డౌన్' హెచ్చరికలతో..

రాష్ట్ర విభజన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పథకం కొనసాగింపునకు హామీనిచ్చినా, మూడేళ్లుగా కాలయాపన మినహా కార్యాచరణ లేకుండా పోయింది. వైద్య సహాయకులుగా గుర్తింపునిస్తే, తక్కువ ఖర్చుతో ప్రాథమిక ఆరోగ్య సేవలను అందిస్తామని చెబుతున్నా, పట్టని ప్రభుత్వంపై గ్రామీణ వైద్యులు మండిపడుతున్నారు. నిర్ణీత గడువునిచ్చి, అప్పటిలోగా అమలు నిర్ణయం ప్రకటించకుంటే సిరెంజ్ డౌన్ సమ్మెకు దిగి, గ్రామస్థాయి నుంచి ఆందోళనకు శ్రీకారం చుడతామని హెచ్చరించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే సోమవారం జరిగిన చర్చలు ఫలించి, గ్రామీణ వైద్యుల శిక్షణకు కొన్ని షరతులతో ప్రభుత్వం అంగీకరించింది. జీవో విడుదలకు సిద్ధమైంది.



ముఖ్యమంత్రి చంద్రబాబుకు సంఘ నేతల వినతి (ఫైల్)

ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఓపెన్ స్కూల్ సొసైటీ స్టేట్ కో–ఆర్డినేటర్ అక్బర్‌అలీ

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమం) : పాఠశాల చదువును మధ్యలో నిలిపివేసిన విద్యార్థులు ఓపెన్ స్కూల్‌ను సద్వినియోగం చేసుకొని చదువులను పూర్తి చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ స్టేట్ కో–ఆర్డినేటర్ అక్బర్‌అలీ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సోసైటీ ఆధ్వర్యంలో విద్యాభ్యాసాన్ని మధ్యలో నిలిపివేసిన విద్యార్థుల కోసం అవగాహన ర్యాలీని వన్‌టౌన్‌లోని వస్త్రలత తదితర ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్‌అలీ మాట్లాడుతూ వన్‌టౌన్ తదితర ప్రాంతాల్లో సుమారు పది వేల మంది విద్యార్థులు చదువును మధ్యలో ఆపివేసినట్లు గుర్తించామన్నారు. వారందరికీ ఓపెన్ స్కూల్ మంచి అవకాశాన్ని కల్పిస్తోందని తెలిపారు. దీనిని మంచి అవకాశంగా భావించి ప్రతి ఒక్కరూ తమ విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. జిల్లా కో–ఆర్డినేటర్ నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సులను పూర్తి చేసుకోవటానికి అవకాశముంటుందని వివరించారు. ప్రతి దుకాణ యజమాని ఒకవేళ తమ వద్ద చదువు ఆపివేసిన విద్యార్థులు ఉంటే వారికి ఈ విధానాన్ని తెలియజేసి వారిని ప్రోత్సాహించాలని చెప్పారు. ఓపెన్ స్కూల్ వివరాల కోసం 94409 44038 సెల్ నంబరుకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యూచర్ పాత్ విద్యాసంస్థ విద్యార్థులు పాల్గొని చుట్టుపక్కల వారికి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫ్యూచర్‌పాత్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ఓపెన్ స్కూల్ విధానంపై అవగాహన ర్యాలీ

డోర్ డెలివరీ

- మద్యం వ్యాపారుల కొత్త ఎత్తుగడ..
- ఫోన్ చేస్తే మద్యం సరఫరా



నందిగామ ప్రాంతంలో మద్యం తరలిస్తుండగా సీజ్ చేసిన వాహనాలు, మద్యం డెలివరీ ఇచ్చేందుకు వెళుతున్న వ్యక్తి

సాక్షి, అమరావతిబ్యూరో :

ఒకవైపు ఇళ్ల మధ్య మద్యం షాపులు వద్దు... బెల్ట్ షాపులు తొలగించండి.. అని మహిళలు ఆందోళనలు చేస్తుండటం.. మరోవైపు బెల్ట్ షాపులు తొలగిస్తామని ప్రభుత్వం ప్రకటనలు చేయడంతో వ్యాపారులు సరికొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. ఏకంగా ఇళ్ల ముంగిటకే మద్యం సరఫరా చేసేలా పథకం రూపొందించారు. తద్వారా తమ ఆదాయం ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాజధాని ప్రాంతంలోని కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 695 మద్యం దుకాణాలు ఉన్నాయి. సుప్రీంకోర్టు తీర్పుతోపాటు నూతన మద్యం పాలసీ వల్ల జాతీయ, రాష్ట్ర రహదారుల వెంబడి ఉండే మద్యం దుకాణాలను నివాసాల మధ్య ఏర్పాటు చేశారు. అయితే, ప్రజల అభ్యంతరాలు, ఆందోళనల కారణంగా మద్యం దుకాణాల ఏర్పాటు విషయంలోనే గందరగోళం నెలకొంది. పలు ప్రాంతాల్లో ఇప్పటికీ నిరసనలు కొనసాగుతూనే ఉన్నాయి. అదే సమయంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీ ప్లీనరీలో తాము అధికారంలోకి వస్తే మద్య నిషేధం ఏ విధంగా అమలు చేస్తామనే విషయంపై స్పష్టమైన ప్రకటన చేశారు. దీంతో ప్రభుత్వంలో చలనం వచ్చింది.

బెల్ట్ షాపుల నివారణకు ఆదేశించింది. ఈ క్రమంలో నిన్న, మొన్నటి వరకు బెల్టు దుకాణాలు లేవని బుకాయిస్తున్న అధికారులు సైతం రంగంలోకి దిగారు. మూడు వేలకు పైగా బెల్టు దుకాణదారులను బైండోవర్ చేశారు. అయినా బెల్టు షాపులు కొనసాగుతూనే ఉన్నాయి. కొందరు బెల్ట్ షాపుల స్థానంలో సంచార మద్యం దుకాణాలను నడుపుతున్నారు. ఇందుకు మద్యం సిండికేట్లు పూర్తిగా సహకారం అందస్తున్నట్లు సమాచారం.

ఆదాయమే లక్ష్యంగా...

రాజధాని ప్రాంతంలో మద్యం వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడటం ఆనవాయితీగా వస్తోంది. ఎక్కువ షాపులను సిండికేట్ సభ్యులే దక్కించుకునేవారు. కొత్తవారు వ్యాపారంలోకి వచ్చినా... నయానో, భయానో తమ దారిలోకి తెచ్చుకునేవారు. ప్రభుత్వ పెద్దలతోపాటు ఎక్సైజ్, పోలీసు శాఖలకు మామూళ్లు ఇచ్చుకుంటూ నిబంధనలు అతిక్రమించేవారు. బెల్టు దుకాణాలతో ప్రతి గ్రామంలో మద్యం ఎరులై పారించి రెండు చేతులా సంపాదించేవారు. ప్రస్తుతం ప్రభుత్వం బెల్ట్ షాపులను తొలగిస్తామని చెబుతుండటం, ఎక్సైజ్ పోలీసులు అక్కడక్కడా దాడులు చేస్తుండటంతో మద్యం సిండికేట్ సభ్యులు తమ వ్యాపార పంథా మార్చుకున్నారు. వ్యాపారం పెంచుకునేందుకు ఇళ్ల ముంగిటకే మద్యం సరఫరా చేయాలని నిర్ణయించుకున్నారు.

ప్రత్యేక దళం ఏర్పాటు...

దాదాపు ప్రతి మద్యం షాపు, బెల్ట్ దుకాణం పరిధిలో ప్రత్యేకంగా ఒక దళాన్ని ఏర్పాటు చేసుకున్నారు. మద్యం అవసరమైనవారు ఈ దళ సభ్యులతోపాటు షాపు యజమానికి ఫోన్ చేసిన వెంటనే మోటారు సైకిళ్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ వ్యాపారంలో అధికార పార్టీ నేతలు కీలక పాత్ర పోషిస్తుండటంతో స్థానిక పోలీసులకు తెలిసినా... ఫిర్యాదులు రావడం లేదని పట్టించుకోవడం లేదు.

వాహనాలు సీజ్ చేసినా...

ఇటీవల ఎక్సైజ్ శాఖ అధికారులకు సంచార మద్యం విక్రయాల గురించి తెలియడంతో పలు వాహనాలను సీజ్ చేశారు. ముఖ్యంగా నందిగామ ప్రాంతంలో సంచార మద్యం విక్రయాలు సాగిస్తున్న ఒక ఆటో, పలు ద్విచక్ర వాహనాలను కూడా ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. అయినా వ్యాపారుల్లో మార్పు రాలేదు.

ప్రత్యేక బృందాలతో నిర్ణీత సమయానికి మద్యం సరఫరా చేస్తూనే ఉన్నారు. ఇళ్ల ముంగిటకే మద్యం వస్తుండటంతో మందుబాబులు సైతం ఖుషీగా ఉంటున్నారు.

లేబుళ్లు లేకుండానే...

సంచార మద్యం సరఫరా దళాల సభ్యులను ఇటీవల అధికారులు పట్టుకున్న నేపథ్యంలో కొనుగోలు చేసిన దుకాణాలు తెలియకుండా ఉండేందుకు వ్యాపారులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఇందులో భాగంగా మద్యం సీసాలపై లేబుళ్లు తొలగిస్తున్నారు. ఒకవేళ ఎక్కడైనా లేబుళ్లు లేని మద్యం విక్రయిస్తుండగా, అధికారులు పట్టుకున్నప్పటికీ... వెంటనే అధికార పార్టీ నేతలు రంగంలోకి దిగుతున్నారు. దీంతో నామమాత్రపు కేసులు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంచార మద్యం సరఫరా విషయాన్ని ఎక్సైజ్ శాఖ ఏసీ సత్యప్రసాద్ వద్ద 'సాక్షి' ప్రస్తావించగా... ఈ విషయం తమ దృష్టికి వస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రాణాల మీదకు తెచ్చిన వడ్డీ వ్యాపారం

అప్పు తీసుకున్న వారి దాడిలో గాయపడ్డ వ్యక్తి



మంగళగిరి : ఆయన చేసే వడ్డీ వ్యాపారమే ప్రాణాల మీదకు తెచ్చిన ఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విజయవాడలో నివాసముంటున్న నాగిరెడ్డి తాడేపల్లిలోని పీడబ్ల్యూడీ వర్క్ షాపులో ఏఈగా పని చేసి రిటైర్ అయ్యారు. వర్క్ షాపులో ఉద్యోగం చేస్తున్నప్పటి నుంచి నాగిరెడ్డి వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. తాడేపల్లి సీతానగరంలో పలువురుకి వడ్డీలకు డబ్బులిచ్చాడు. అయితే డబ్బులు తీసుకున్న కొందరు అధిక వడ్డీ వసూలు చేస్తున్నారు.. తాము చెల్లించలేమంటూ అడ్డం తిరిగారు. దీంతో కొంత కాలంగా కొందరితో వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గతంలో వడ్డీకి డబ్బులు తీసుకున్న వారు నాగిరెడ్డిని అంతమొందించేందుకు ప్రయత్నించగా తప్పించుకున్నాడు. దీంతో డబ్బులు ఇవ్వాల్సిన పలువురిపై నాగిరెడ్డి కోర్టులో కేసు వేశారు. గుంటూరు కోర్టులో మంగళవారం వాయిదా చూసుకుని మంగళగిరి వచ్చాడు. ఇక్కడ ఉన్న కేసులలో వాయిదా విషయం తెలుసుకునేందుకు కోర్టుకు వెళ్తుండగా అక్కడ కాపు కాసి ఉన్న కొందరు నాగిరెడ్డిపై ఆకస్మికంగా కత్తితో మెడపై దాడి చేశారు. అక్కడే ఉన్న కొందరు అడ్డు పడటంతో దాడి చేసిన వారు పారిపోయారు. స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన చోటు చేసుకోవడం పోలీసులను కంగు తినిపించింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు నాగిరెడ్డిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి నిందితుల కొరకు గాలింపు చేపట్టినట్లు తెలిపారు.

తపాలా శాఖలో నేడు ఒకరోజు సమ్మె

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్) : తపాలా శాఖలో ఉన్న సమస్యల పరిష్కారంలో తాత్సార్యాన్ని నిరసిస్తూ బుధవారం దేశవ్యాప్తంగా పోస్టల్ ఉద్యోగులు ఒకరోజు సమ్మె చేయనున్నారు. పలు విభాగాల్లో ఉన్న ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలి, కమలేష్ చంద్ర కమిటీ సానుకూల సిఫార్సులను అమలు చేయాలి తదితర పలు డిమాండ్ల సాధన కోసం ఈ సమ్మె చేపట్టినట్లు క్లాస్–3 ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు జె.రామసుబ్బయ్య, పోస్ట్‌మెన్ ఆంధ్ర రాష్ట్ర సర్కిల్ కార్యదర్శి సీహెచ్ విద్యాసాగర్, అసోసియేషన్ నాయకులు తెలిపారు.

నిరుపయోగ బోరు బావులు మూసేయకపోతే చర్యలు

రూరల్ ఎస్పీ వెంకటప్పలనాయుడు



గుంటూరు ఈస్ట్ : జిల్లాలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను తక్షణమే పూడ్చి వేయాలని రూరల్ ఎస్పీ సీహెచ్. వెంకటప్పలనాయుడు ఆదేశించారు. తన కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ చిన్నారులపాలిట ప్రాణాంతకంగా మారిన బోరు బావుల ఘటనలు పునారావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వారం రోజుల తర్వాత బోరు బావులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్క్ ప్రారంభిస్తామన్నారు. ఎవరైనా నిరుపయోగంగా ఉన్న బోరు బావులను మూసివేయనట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బోరు బావుల్లో చిన్నారులు పడుతున్న ఘటనలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు.

విభజన హామీల అమలు తర్వాతే అసెంబ్లీ సీట్లు పెంచాలి

మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు

పాతగుంటూరు : వెనుకబడిన 7 జిల్లాలకు బకాయిపడిన నిధులు, రైల్వే జోన్, కడప ఉక్కు కర్మాగారం, దుగ్గరాజు పట్నం పోర్టు, రెవెన్యూ లోటు, రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చకుండా అసెంబ్లీ సీట్లను 175 నుంచి 225 కు పెంచాలని సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలపై మాజీ ఎమ్మెల్సీ కేఎస్. లక్ష్మణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సీట్ల పెంపు అవసరమా అనే అంశంపై బ్రాడీపేటలోని ఎస్‌హెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ రాజ్యసభ సభ్యుడు యలమంచిలి శివాజీ మాట్లాడుతూ అసెంబ్లీ సీట్ల పెంపునకు అనేక అవరోధాలు ఉన్నాయని చెప్పారు. సీట్ల పెంపు జరిగే పని కాదని విభజన చట్టం అమలుపై ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. కమిటీ కన్వీనర్, న్యాయవాది సుంకర కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రత్యేక హోదా విభజన హామీలన్నీ నెరవేరేవరకు ఆంధ్రా జేఏసీ పోరాటం చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో 'ఆప్' రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ సేవాకుమార్, చెవుల కృష్ణాంజనేయులు, అవధానుల హరి, పీఎస్. మూర్తి, కార్మిక నాయకులు సాంబశివరావు, బేగ్, లోక్‌సత్తా నాయకులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె జయప్రదం

జిల్లాలోని అన్ని శాఖల మూత

సాక్షి, అమరావతి బ్యూరో : బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు బ్యాంకుల ప్రైవేటీకరణకు నిరసనగా మంగళవారం దేశవ్యాప్తంగా చేపట్టిన బ్యాంకుల సమ్మెను జయప్రదం చేశారు. బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. తమ డిమాండ్‌లను ముఖ్యంగా ప్రైవేటీకరణ, సామాజిక బ్యాంకింగ్ రంగ, కార్మిక రంగ వ్యతిరేక విధానాలు, తక్కువ వేతనాలతో ప్రైవేటు వ్యక్తుల ద్వారా శ్రమ దోపిడీపైన ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్యాంకు రుణాలు ఎగవేతదారులకు ఇచ్చే రాయితీలను ఖాతాదారులపై సర్వీసు టాక్స్ రూపంలో చేసే దోపిడీకి వ్యతిరేకంగా అన్ని ప్రధాన కార్యాలయాలు, శాఖల వద్ద ధర్నా నిర్వహించారు. ప్రధానంగా గుంటూరులోని కన్నావారితోట ఎస్‌బీఐ, గుంటూరు మెయిన్ బ్రాంచ్ వద్ద జరిగిన కార్యక్రమంలో భారీ ఎత్తున బ్యాంకు ఉద్యోగులు పాల్గొని తమ నిరసన వ్యక్తం చేశారు. సమ్మె ప్రభావంతో జిల్లాలోని అన్ని బ్యాంకుల శాఖలు మూతపడ్డాయి, కోట్లాది రూపాయల లావాదేవీలు స్తంభించాయి. వందలాది మంది స్టేట్ బ్యాంకు ఉద్యోగులు నినాదాలు చేస్తూ ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో గుంటూరు మాడ్యుల్ ఆఫీసర్ డెప్యూటీ జనరల్ సెక్రటరీ కిషోర్‌కుమార్, స్టాఫ్ యూనియన్ డెప్యూటీ జనరల్ సెక్రటరీ పగడాల ప్రసాద్, రీజినల్ సెక్రటరీ సత్యనారాయణరావు, అసిస్టెంట్ జనరల్ సెక్రటరీలు ఎన్.శ్రీనివాసాచార్యులు, పీవీ రావు, సొసైటీ అధ్యక్షుడు ఎస్‌కే సలాం, సొసైటీ డైరెక్టర్ పీఎస్‌వీ వెంకటేశ్వరరావు, వివిధ లోకల్ సెక్రటరీలు, సభ్యులు, పెద్ద ఎత్తున పాల్గొని నిరసన తెలిపారు. ఆఫీసర్స్ అసోసియేషన్ డీజీఎస్ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంక్‌ల నుంచి కోట్లాది రూపాయలు రుణాలుగా తీసుకుని ఎగవేసే వారి సంఖ్య అధికమైందన్నారు. గతంలో రుణాలు రద్దు పరచాలంటే బ్యాంకు కమిటీ సమావేశమై నిర్ణయం తీసుకునేదని చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వమే ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటోందని తెలిపారు. ఈ విషయంలో బ్యాంకులకు ఎలాంటి స్వేచ్ఛ ఇవ్వడం లేదన్నారు. నిరర్ధక ఆస్తులు జప్తు చేయడంలో గట్టి విధానాలు అనుసరించాలని సూచించారు. ప్రజలపై పడుతున్న అనేక రకాలైన బ్యాంకు చార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. స్టాఫ్ యూనియన్ నాయకులు ప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేట్‌ల కోసమే బ్యాంకులను ప్రైవేటీకరించడానికి, ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వాటిని క్రమేణా ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి అప్పజెప్పాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. ప్రైవేటుపరమైతే పని గంటలు పెరిగి పొందిన హక్కులు హరించుకుపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా రుణం ఎగవేతదారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం ద్వారా ఈ రంగాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. సెప్టెంబరు 15న ఢిల్లీలో జరిగే ర్యాలీలో ఎంప్లాయిస్, ఆఫీసర్స్ అందరూ పాల్గొంటారని చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఆయా సంస్థల ఉద్యోగులదేకాక, ప్రతి పౌరుడు హక్కుగా భావించాలని వారు విజ్ఞప్తి చేశారు.


బ్యాంక్ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతున్న కిషోర్‌కుమార్



సెల్ తడిస్తే ఫికర్ వద్దు..
జాగ్రత్తలు అద్దు!

పాత గుంటూరు : నిత్య జీవితంలో మానవుడికి మొబైల్ ఫోన్ లేందే కాలంగడవని పరిస్థితి కొనసాగుతోంది. నేటి ఆధునిక సమాజంలో మనిషి భోజనం చేయకుండా ఉండవచ్చేమో కానీ.. మొబైల్ ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నాడంటే అతిశయోక్తి కాదు. బయటకు వెళ్లిన సమయంలో వర్షం వస్తే మన వెంట ఉండే మొబైల్ ఫోన్ తడిసి పాడైపోయే అవకాశం ఉంటుంది. వర్షంలో బయటకు వెళ్లే వారు మొబైల్ ఫోన్ విషయంలో తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పొరబాటున మొబైల్ ఫోన్ తడిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. స్మార్ట్ ఫోన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి.. తదితర ప్రశ్నలకు నిపుణుల సూచనలు తెలుసుకుందాం.

రక్షణ కవచాల ఏర్పాటు తప్పనిసరి

వర్షాకాలం బయటకు వెళ్లే సమయంలో వర్షానికి మొబైల్ తడవకుండా ఉండేందుకు ఫోన్‌కు రక్షణ కవచాలను (సెల్ కవర్స్)ను ఏర్పాటు చేసుకోవాలి. వర్షంలో బయలుదేరాల్సి వస్తే సెల్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం. వర్షంలో తడిస్తే సెల్ ఫోన్‌ను ఆన్ చేయకుండా చార్జింగ్ పెట్టరాదు.

పనితీరు చెక్ చేసుకోవాలి

- వర్షానికి మొబైల్ ఫోను తడిచినట్లు భావిస్తే మీ డివైజ్ పనితీరు ఎలా ఉందో ముందుగా తెలుసుకోవాలి. ఈ సమయంలో కీ ప్యాడ్ ఉన్న మొబైల్ అయితే బటన్లను ఎక్కువగా ప్రెస్ చేయరాదు. అనంతరం మొబైల్ ఫోన్ నుంచి బ్యాటరీని వేరుచేయండి. ఇలా చేయడం వల్ల షార్ట్ సర్క్యూట్ బెడద తగ్గుతుంది.
- కీప్యాడ్ ప్యానల్‌ను వేరుచేయడం. ఫోన్‌లోని సిమ్, మెమరీ కార్డును వేడి చేసి పొడి టవల్ తీసుకుని తడి ఉన్న ప్రదేశాన్ని డ్రై చేయాలి.
- తడి అయిన ప్రదేశం ఆరిన అనంతరం ఫోన్‌ను 24 గంటల పాటు బిగుతైన ఎయిర్ కంటైనర్‌లో ఉంచాలి. ఫోన్ పూర్తిగా ఆరినట్లు అనిపిస్తే బ్యాటరీని జత చేసి స్విచ్ ఆన్ చేయాలి.

స్మార్ట్ ఫోన్ విషయంలో..

- స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌పై తడి కనిపిస్తే ముందుగా సెల్ స్విచ్ ఆఫ్ చేయాలి.
- బ్యాటరీ, మెమరీ కార్డు, సిమ్ కార్డులను వేరు చేయాలి.
- మొదట బ్యాటరీని ఆరబెట్టాలి.
- కంప్యూటర్, టీవీలకు సమీపంలో తడిచిన సెల్‌ఫోన్‌ను ఉంచరాదు.
- స్పీకర్లు, రిసీవర్లలో నీరు వెళ్లే అవకాశం ఉంటుంది.
- వీటిలో తడి పూర్తిగా ఆరిన అనంతరమే బ్యాటరీని జత చేయాలి.
- వర్షంలో సెల్ ఫోన్‌తో ప్రయాణిస్తుంటే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం.
- ఫోన్ కవర్లు మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.200 వరకు లభిస్తున్నాయి.

టచ్ స్క్రీన్ విషయంలో అప్రమత్తత అవసరం

- స్మార్ట్ ఫోన్, టాబ్లెట్ పీసీలను ఉపయోగించే వారు తరచూ స్క్రీన్ క్లీనింగ్ విషయంలో అప్రమత్తత పాటించాల్సి ఉంది. లేకుంటే టచ్ స్క్రీన్ మన్నిక కోల్పోయే అవకాశం ఉంది.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు డిస్టిల్డ్ వాటర్ లేదా వైట్ వెనిగర్‌ను ఉపయోగించాలి. లేనిపక్షంలో క్లీనింగ్ కిట్‌తో వచ్చిన సొల్యూషన్‌తో క్లీన్ చేయవచ్చు.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు కఠిన రసాయనాలు, ఆల్కహాల్ ఆధారిత పదార్థాలను వినియోగించరాదు.
- శుభ్రం చేసేందుకు మైక్రోఫైబర్ క్లాత్‌ను మాత్రమే వాడితే మంచిది. ఇవి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.
- స్క్రీన్ క్లీనింగ్‌కు గరుకు బట్టలు, పేపర్ టవల్స్, టిష్యూ పేపర్స్ వంటి వాటిని ఉపయోగించకండి. చేతులతో స్క్రీన్‌పై బలంగా రాపిడీ చేయరాదు. వీటిని ఉపయోగించినట్లయితే స్క్రీన్‌పై గీతలు పడే అవకాశం ఉంది.



దక్షిణ భారతదేశంలోని ప్రముఖ శైవక్షేత్రంగా భాసిల్లుతున్న కోటప్పకొండ వేదఘోషతో ప్రతిధ్వనిస్తోంది. చతుర్వేదాలు అభ్యసించే విద్యార్థులతో కోటయ్య సన్నిధి కళకళలాడుతోంది. వేదాలతో పాటు పలు రకాల సూక్తాలు, ధర్మశాస్త్రాలను ఇక్కడ బోధిస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఇక్కడ లయబద్ధంగా ఉచ్ఛరించే వేద మంత్రాలతో ఈ ప్రాంతం పులకిస్తోంది. బ్రహ్మాది దేవతలకు మంత్రోపదేశం చేసిన మేధోదక్షిణామూర్తి కొలువైన కోటప్పకొండ వేద ప్రతిధ్వనితో దేదీప్యమానంగా వెలుగొందుతోంది.



కోటప్పకొండలో వేద పాఠశాల భవనం

వేదం.. అణువణువున

- **నిర్మలయా ప్రశాంతాయ దక్షిణమూర్తయే నమః**
- **వేద ఘోషతో ప్రతిధ్వనిస్తున్న కోటప్పకొండ**
- **టీటీడీ ఆధ్వర్యంలో వేద పాఠశాల నిర్వహణ**
- **స్మార్త, ఆగమ విద్యాబోధన**

నరసరావుపేట రూరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోటప్పకొండ దిగువభాగంలో వేదపాఠశాలను నిర్వహిస్తున్నారు. మూడేళ్ల క్రితం కోటప్పకొండలో కొలువై ఉన్న త్రికోటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలోనే పాఠశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది కొండ దిగువన పక్కా భవనాల నిర్మాణం పూర్తిచేయడంతో అందులో వేదపాఠశాల సాగుతోంది. 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన వేదపాఠశాల నేడు 60 మంది విద్యార్థులతో అలరారుతోంది.

నాలుగు విభాగాల్లో వేద విద్య..

వేద పాఠశాలలో నాలుగు విభాగాల్లో విద్యార్థులకు వేదాలను బోధిస్తున్నారు. కృష్ణయజుర్వేదం, యజుర్వేదస్మార్తం, శైవాగమం, సంస్కృతంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వేద విద్యను వ్యాప్తిచేయడంలో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలలా వేద విద్యాలయాలు ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు వేద విద్యకు అర్హులుగా నిర్ణయించి అందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆయా విభాగాల్లో శిక్షణ పొందిన ధర్మవీరులు దేశ నలుమూలల ఆధ్యాత్మికత వ్యాప్తికి కృషి చేస్తారు. ఆలయ ప్రతిష్టలు, దైవపూజలు, శాంతి కల్యాణాలకు సంబంధించి శైవాగమనాన్ని బోధిస్తారు. మనిషి పుట్టుక మొదలుకొని గిట్టిన అనంతరం నిర్వహించే క్రతువులను స్మార్తంలో చెబుతారు.



వేదాలు వల్లెవేస్తున్న చిన్నారులు

విద్యార్థులకు సకల సౌకర్యాలు..

వేదపాఠశాలలో చేరిన విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన విద్యతో పాటు విద్యానంతరం ఆర్థిక సహకారాన్ని కూడా టీటీడీ అందిస్తు సంస్కృతంలో విద్యాబోధన కొనసాగుతుంది. 12 ఏళ్ల వేద అధ్యయనం ప విద్యార్థులకు సలక్షణ ఘనాపాటి, 8 ఏళ్ల స్మార్తం పూర్తిచేసిన వారికి స్మార్త భట్టారక, ఆగమమం పూర్తిచేసిన వారికి ఆగమ భట్టారక సర్టిఫికెట్లను అం వీటితో పాటు వీరి జీవనానికి అవసరమైన ఆర్థిక సహకారం అందుతుంది కోర్సులో చేరిన విద్యార్థులకు రూ.3 లక్షలు, 8 ఏళ్ల కోర్సులో చేరిన వారికి ఆయా విద్యార్థుల పేరు మీదగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు. కోర్సు పూర్తయి తరం సర్టిఫికెట్లతో పాటు వడ్డీతో కలిపి నగదును అందిస్తారు.




పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు


సంప్రదాయాలకు విస్తృత ప్రచారం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు నిలిచిన యోగ విద్యను వేద విద్యతో మిళిత ఇక్కడ అందిస్తున్నారు. ఉదయాన్నే బ్రహ్మ ర్తాన నిద్రలేచిన విద్యార్థులు 6 నుంచి 7 గం వరకు యోగాసనాలు అభ్యసిస్తారు. ప్రాణా ఓం కారం, శాంతి మంత్రాలను పఠించి యో విద్యను పూర్తిచేస్తారు. అనంతరం తమ దైన కార్యక్రమాలను నిర్వహించుకుని వేద విద్య మిస్తారు.





...నాదం !



వేద పఠనం రక్షణ కవచం



కోటప్పకొండ శైవక్షేత్రంలో వేద పఠనం చేయడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయి. వేద పఠనం ద్వారా ఉద్భవించే శక్తి తరం గాల వల్ల కోటప్పకొండ పరిసర ప్రాంతాలు స్వామి వారి రక్షణ వలయంలో ఉన్నట్టుగా భావించవచ్చు. వేద పఠనం వల్ల సకల శుభాలు వనగూరుతాయి.

– కృష్ణవాసుకి శ్రీకాంత్, సంస్కృత అధ్యాపకుడు

స్వామి వారి చెంత వేద పఠనం అద్భుతం



వేదాలకు మూలమైన మేధోదక్షిణామూర్తి సన్నిధిలో వేద పఠనం చేయడం పూర్వ జన్మ సుకృతం. భగవంతుడు మంత్రం ఆధీనంలో ఉంటాడు. అటువంటి మంత్రంలో ఉన్న శక్తి స్వామి వారి సన్నిధిలో వేద పఠనం వల్ల ద్విగుణీకృతమవుతుంది. కొండపైన స్వామి వారు కొండ కింద, స్వామి పాదాల చెంత వేద పఠనం అద్భుతం.

– చంద్రశేఖర ఘనాపాటి, అధ్యాపకుడు





వేద పఠనం చేస్తున్న విద్యార్థులు

- రైతు బజార్ల ద్వారా అమలు
- ఐదు కేజీలు కనీసం ఆర్డర్ ఇస్తే కూరగాయలు ఇంటికే
- ఈవారంలో మున్సిపాలిటీల్లో అమలుకు శ్రీకారం
- యాప్‌పై విస్తృత ప్రచారానికి రంగం సిద్ధం

కూర్చున్న చోటికే కూరగాయలు!



ఆన్‌లైన్ విధానం ద్వారా కూరగాయల సరఫరాకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విజయవాడలోని రెండు రైతు బజార్లలో ఈ విధానం అమలు చేస్తుండగా ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలోని రైతు బజార్లలో అమలుకు రంగం సిద్ధం చేస్తోంది. ఉద్యోగులు, వృద్ధులు మార్కెట్‌కు వచ్చి కూరగాయలు తీసుకెళ్లలేని వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

గుడివాడ : యాప్‌లో ఆర్డర్ చేస్తే నేరుగా రైతుబజారు నుంచి ఇంటికి కూరగాయలు తీసుకొచ్చే విధానం అందుబాటులోకి వచ్చింది. విజయవాడ నగరంలో రెండు రైతుబజార్లలో అమలు చేసిన ఈ విధానం కొద్దిరోజుల్లో మున్సిపాల్టీల్లోని రైతు బజార్లలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 22 రైతుబజార్లు ఉన్నాయి. ఆన్‌లైన్ కూరగాయల సరఫరా విధానం ప్రస్తుతం విజయవాడలోని కేదారేశ్వరపేట, సింగ్ నగర్ రైతు బజార్లలో అమలు చేస్తున్నారు. ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్న రైతు బజార్లలో ఆన్‌లైన్ కూరగాయల విధానం అమలు పరచాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగానే ఆన్‌లైన్ విధానం, మొబైల్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

యాప్ ద్వారానే అన్నీ..

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ రైతుబజార్ కృష్ణా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో అడిగే వివరాలు నింపి ఏఏ కూరగాయలు కావాలి అనే దాన్ని నింపి ఆర్డర్ ఇస్తే మనం కోరుకున్న నాణ్యమైన కూరగాయలు ఇంటి తలుపు తడతాయని చెబుతున్నారు.

ఐదు కేజీల కూరగాయలు కనీసం ఆర్డర్‌గా..

యాప్ ద్వారా కూరగాయలు బుక్ చేసుకోవాల్సిన వారు కనీసం ఐదు కేజీల కూరగాయలు ఆర్డర్ ఇవ్వాల్సి ఉంది. అంతకన్నా తక్కువ ఆర్డర్‌కు డెలివరీ ఉండదు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి 12 గంటలలోపు ఆర్డర్ ఇవ్వాలి. వచ్చిన ఆర్డర్‌ను అదే రోజు సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు ఇంటికి డెలివరీ ఇస్తారు.

కేజీకి రూ.5 అదనం

ఇంటికి డెలివరీ ఇవ్వటానికి కేజీకి రూ.5 అదనంగా తీసుకుంటారు. రైతు బజారు బోర్డు ధరకన్నా ప్రతి కూరగాయల రకానికి ఐదు రూపాయలు డెలివరీ చేసినందుకు పొందుతారు. ఇందు కోసం ప్రతి రైతు బజారులో ఇద్దరు డెలివరీ బాయిస్, ప్యాకింగ్ కోసం ఇద్దరిని నియమిస్తారు.

సేవే మార్గం.. 'శ్రీసమాజ' ధ్యేయం

ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు.. అండగా మేమున్నామని నిలుస్తున్నారు. కొందరు లారీ డ్రైవర్లు సంఘటితంగా సేవా మార్గంలో సాగిపోతూ సమాజ సేవలో తరిస్తున్నారు. కష్టాల్లో ఉన్నవారికి శ్రీసమాజ సేవా సంఘం అన్నలా ఆదరిస్తోంది. తమవంతు సాయం చేస్తోంది.

మండవల్లి (కైకలూరు) : లారీ డ్రైవర్లు సంఘటితంగా ఏర్పడి సేవలో సాగిపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దేవగళ్ల సత్యనారాయణ కష్టాల్లో ఉన్న ఆర్తులకు సాయం చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. దీంతో ఐదేళ్ల క్రితం శ్రీసమాజ సేవా సంఘం అనే సంస్థను ఏర్పాటు చేశారు. దీని ద్వారా బ్లడ్ బాటిళ్ల సరఫరా, నడవలేని వారికి వాకర్స్, దివ్యాంగులకు వీల్‌చైర్స్, అగ్ని ప్రమాద బాధితులకు వంట పాత్రలు, దుస్తుల పంపిణీ, చలికాలంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. అతను చేస్తున్న సేవా దృక్పథానికి ఆకర్షితులై పలువురు ఈ మార్గంలోకి వచ్చారు. అమలాపురానికి చెందిన గొవ్వాల గోపి, రాజమండ్రికి చెందిన గరగ శ్రీను, పాలకొల్లుకు చెందిన గూడవల్లి గంగయ్య, పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురానికి చెందిన వేముల కిరణ్‌కుమార్, రాజమండ్రికి చెందిన కడియం మధు స్పందించి శ్రీసమాజ సేవా సంఘంలో చేరారు.



రాజమండ్రిలో వాకర్ వితరణగా ఇస్తున్న శ్రీసమాజ సభ్యులు (ఫైల్)

దీంతో అప్పటి నుంచి ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చినా ఈ సంఘం అక్కడికి చేరి వీలైనంత సాయం అందిస్తున్నారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారు 81066 53638 అనే నంబరుకు ఫోన్ చేస్తే ఉచితంగా రక్తం అందిస్తామని సంస్థ కన్వీనర్ సత్యనారాయణ తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTO MOBILE

VEHICLE FOR SALE

■మీ పాత కార్లు అమ్మాలన్నా/కొనాలన్నా 2006 పైన మీరు ఊహించిన రేట్లు మీ ఇంటి వద్దే వ్యాల్యు కట్టబడును. జన్యూన్ బై అండ్ సేల్. 81431 62989, 94911 94589 [G-609896]

EDUCATION

■ఎటువంటివిద్యార్హతలేనివారుడైరెక్ట్‌గా10th,ఇంటర్, BA,B.Com,B.Sc,M.A,M.Com,M.Sc(AllGroups) ITI, TTC. పాస్ గ్యారంటి శిక్షణ, శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్,2/11, బ్రాడీపేట, Gnt. 8008145999 [G-597341]

■గీతం, శ్రీకృష్ణదేవరాయ, రాయలసీమ యూనివర్శిటీల ద్వారా ఎటువంటి విద్యార్హత లేని వారు డైరెక్టుగా BA,B.Com,B.Sc,MA,M.Sc(All Branches), MBA, M.Comకు సంప్రదించండి.ప్రతి ఆదివారం క్లాసులు జరుగును, ఆథరైజ్డ్ స్టడీ, ఎగ్జామ్‌సెంటర్,కెరీర్‌డిగ్రీకాలేజి,2/9, బ్రాడీపేట, గుంటూరు. 9989990661,0863-2326032 [G-408]

■ఒకే సం॥లో/2 1/2 సం॥ B.Sc, B.Com, B.Tech, BA, ఇంటర్, Xను అన్ని Govt Jobలకు పాస్ గ్యారంటితో పొందుటకు 28-8-17 లోగా సంప్ర॥ 93464 46079 [G-597338]

■**MBBS,** BDS, BAMS, BHMS, (గైడెన్స్ కొరకు),10th, ఇంటర్, AP Nos, NIOS, డిగ్రీ, PG (all groups) BTech,MTech, BEd, MBA, MCA. Dr.సలాం ✆ 99639 11565 [G-597389]

■**Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 8184804474, 9573886603. [P-73]

HOME TUTIONS

■**మీ ఇంటి వద్దనే ట్యూషన్ చెప్పబడును.** KG-10th(STATE/CBSE/ICSE) Inter (MPC/BiPC) NEET,IIT-JEE, BTech, Spoken English✆9290 9290 65 [G-597400]

REALESTATE

PLOT FOR SALE

■**చిలకలూరిపేటకు 8 Km, మార్టూరుకు 3 Km,** NH-16 (Old NH-5) దగ్గరగా DTCP వారి అప్రూవుడ్ ప్లాట్లు తక్కువ ధరకు అమ్మబడును. లోను/వాయిదాల సౌకర్యం కలదు. Ph: 99499 11691 [G-617312]

■**శ్రీ శుభోదయ ఎస్టేట్స్ వారి GMC అప్రూవల్** ప్లాట్స్ 6 కి.మీ లోపు పూర్తి వాస్తుపరంగా 150, 200 చ॥గ॥ ఒక నెల కాలవ్యవధిలోపు పాత రేట్లకే అమ్మబడును. ✆ 93948 33394 [G-991]

అద్దెకు కావలెను

■**Looking For 8,000Sft Commercial** Space Training Center at Narasaraopet & Chirala ✆ 94934 05931, 98662 76544, 040-40320320 [O-595272]

SERVICES

ASTROLOGY

■ముఖం చూచి జ్యోతిష్యంచెప్పబడును. ప్రేమ,పెళ్ళి, ఉద్యోగం,వ్యవసాయం ఎటువంటి సమస్యలకైన పరిష్కారం గ్యారెంటిగా చూపబడును. ఓంకారం కొండ దేవతలజ్యోతిష్యాలయం,గుంటూరు✆7330848744 [G-597381]

BUSINESS OFFER

క్రొవ్వొత్తుల తయారీ

■మైనపువత్తులు తయారుచేసి రోజుకు అధిక ఆదాయం సంపాదించండి. ముడిసరుకులు మేమే ఇస్తాం, కొంటాం. No Charges. సంప్ర॥ శాంతి క్యాండిల్స్. సెల్: 7550180671, 7550180681 [K-614437]

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ॥2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కోంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

CELL PHONE SERVICES

■సొంతంగా షాపు పెట్టుకునే విధంగా సెల్‌ఫోన్ రిపేరు రెండు నెలలలో తెలుగులో నేర్పబడును. 100%ప్రాక్టీస్. ఫీజు 6వేలు, సచిన్ సెల్ టెక్నాలజీస్, బ్రాడీపేట, 3వలైను. గుంటూరు 9849807659 [G-597314]

GOLD FINANCE

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 96039 41444 [G-597452]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 7095615131 [G-617307]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 9908818688 [B-513]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6190]

■**Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర॥ ✆ 9642796420, 9642796421 [O-595421]

■బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]

HEALTH CARE

■బొల్లి, తెల్లమచ్చలు, సొరియాసిస్‌లకు ఎటువంటి పత్యం లేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సంప్ర॥ 96030 55647, 79953 92747 [G-597359]

WEIGHT LOSS

■5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]

WANTED

■**ఆఫీస్ మేనేజర్ కావలెను.** పిజి/యమ్‌బిఎ, టూవీలర్, మార్కెటింగ్/అడ్మినిస్ట్రేషన్‌లో 5 సం॥ అనుభవం, కష్టించి పనిచేసేతత్వం ఉన్నవారు సం॥ఇండస్ కమ్యూనికేషన్స్, 5/1, అరండల్ పేట, గుంటూరు. ఫోన్ : 98499 83695 [G-984]

■**ప్రముఖ కంపెనీలో చేరిఇంటివద్దనే ఉంటూ** వ్యాపార ప్రకటనలు SMSలు చేయుటకు అభ్యర్థులుకావలెను.ఆకర్షణీయమైనజీతం Cont: Srinu(MCL)✆99596 89965 [G-617265]

■**Wanted Music Teacher** (Full time/Part time) in English medium school near Mangalagiri. Attractive salary. ✆9866157690, 8498033031 [G-617264]

■**Wanted Girls aged 18-24Y to work** as sales girls in UTTAM Jewellers. Q:10th-Degree. Fruit market, Main road, Guntur ✆97003 11201 [G-597437]

■**ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఫీల్డ్** ఆఫీసర్స్, సెక్యురిటీ గార్డ్స్ అర్జంటుగా కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ గుంటూరు✆7386743664 [G-617266]

■**ప్రముఖ సంస్థలో పనిచేయుటకు కంప్యూ**టర్ ఆపరేటర్ మరియు బ్యాంక్‌ఎండ్ అభ్యర్థులు కావలెను. జీతం : 8000/- ✆9246485998, 8099976998 [G-617267]

■**గుంటూరు, బ్రాడీపేటలో గల బాయ్స్** హాస్టల్ నందు పనిచేయుటకు మగమనిషి కావలెను.జీతం:6000/- భోజనం+వసతి కల్పించబడును. ✆7013333138 [G-617311]

■**గుంటూరు అమరావతిరోడ్‌లోనిప్రముఖ** షోరూమ్ నందు పనిచేయుటకు సేల్స్ గరల్స్ బ్యూటీషియన్స్ & లేడి టైలర్స్ కావలెను✆8142977774,8142977768 [G-617310]

■**ప్రముఖ ఐరన్‌షాపు నందు పనిచేయుటకు అనుభవం** గల అకౌంటెంట్(Male), లేడీ కాషియర్, మార్కెటింగ్ యువకులు, కారు డ్రైవర్లు, 207 డ్రైవర్లు అర్జెంటుగా కావలెను. నల్లపాడురోడ్డు, గుంటూరు. 81254 52525 [G-617262]

■**కనీసం 10,000 జాబ్ కోసం ఎదురు** చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా ప్రముఖ కంపెనిలో ఉద్యోగ అవకాశాలు కలవు. సంప్ర॥ 78932 48811, 73375 66650 [G-287]

■**రైతు బిడ్డలకు శుభవార్త! మీ ఊరిలోనే ఉంటూ** WHO సర్టిఫైడ్ ఆర్గానిక్స్ గ్రోత్ బూస్టర్స్‌కి ప్రమోటర్స్ కావలెను. వ్యవసాయ ప్రావిణ్యత కల్గిఉండాలి.జీతం8000/-ఆపైన+TA+DA 9491214492 [G-336]

■**మా నూతన శాఖలో 36(స్త్రీ/పు) ఉద్యోగాలు** జీః9500/-+బోనస్+ఫ్రీ రూమ్. అః10-డిగ్రీ(పాస్/ఫె) 32సం॥లోపు వారు సంప్ర॥ సింధూ ప్రమోషన్స్, 14/3, అరండల్‌పేట, గుంటూరు. 90147 67709 [G-12276]

■**AP రాజధానియైన గుంటూరులో** ప్రముఖ కంపెనిలో పనిచేయుటకు యువకులు కావలెను. SC, STలకు డైరెక్ట్ జాయినింగ్ రూం ఫ్రీ+ఫీజు లేదు. సంపాదన 8-10వేలు. Ph: 95535 67832 [G-288]

■**రేణుక హాస్పటల్ గాంధి బొమ్మ ఎదురు కొరిటి**పాడు గుంటూరులో పనిచేయుటకు ల్యాబ్ టెక్నిషియన్స్, శాంపిల్ కలెక్షన్ బాయ్స్, నర్సింగ్ స్టాఫ్, మార్కెటింగ్‌ఎగ్జిక్యూటివ్స్‌కావలెను.9701490546 [G-94]

■**ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో** నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్రః94907 89174, 91332 95777 [G-597439]

■**వెంటనే కావలెను.** GTS కంపెనీలు, కాలేజీలు ఆఫీసులలో రిసెప్షనిస్ట్-10, కం॥ఆపరేటర్స్ -15, అకౌంటెంట్స్-10,ఇన్‌ఛార్జెస్-20,కలెక్షన్‌బాయ్స్-30, సేల్స్‌ఎగ్జిక్యూటివ్స్-10.అః7th-PG.Ph:9703308277 [G-597396]

■**Wanted Sales Men for Smart Life** Show Room (BSA Hercules) 13th Lane, 2nd Cross Road, Arundalpet, Guntur. Cont: 9849250250 [G-136]

■**Wanted Gym Trainer (Male/**Female) Receptionist for Smart Life Gym,Main Road, Brundavan Gardens, Guntur. Cont: 9849250250 [G-135]

■**గుంటూరుసిటీ, నరసరావుపేట, సత్తెనపల్లిలలో** పనిచేయుటకు సెక్యురిటీగార్డ్స్, Ex.సర్వీస్‌మెన్స్ కావలెను. అ:10th, ఇంటర్, రూమ్‌ఫ్రీ, సబ్సిడీ మీల్స్, PF,ESI కలదు.✆95020 87373 [G-597438]

■**గుంటూరు ప్రముఖ కాలేజి నందు** Pro's మీద టీమ్‌లీడర్‌గా పని చేయుటకు అనుభవం కల్గిన (3 Yrs) అభ్యర్థులు కావలెను. 88851 33399 [G-412]

■**బార్ & రెస్టారెంట్** నందు పనిచేయుటకు పార్ట్ టైం, ఫుల్ టైం సప్లయర్స్, లిక్కర్‌బాయ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. వసతి+భోజన సౌకర్యం కలదు. సంప్రః 7032784260 [G-139]

■**అర్జంటుగా కావలెను. PVT కంపెనీలలో** కం.ఆపరేటర్స్,సూ.వైజర్స్,అకౌంటెంట్స్,కలెక్షన్,రిసెప్షనిస్ట్,టెలీకాలర్స్,ఎగ్జిక్యూటివ్స్,ఇన్‌ఛార్జెస్,ITIహెల్పర్స్,అ:7-PG✆7993976590 [G-597398]


■**గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు పని** చేయుటకు యువతీ, యువకులు, గృహిణులు, రిటైర్డ్ అయినవారు మరియు ఔత్సాహికులు కావలెను.జీతం:10వేలు ✆7981213624 [G-617301]

■**ల్యాబ్ టెక్నిషియన్స్ (DMLT or B.Sc** MLT) కావలెను. శ్రీ సిద్దార్థ హాస్పిటల్, ఓల్డ్ క్లబ్‌రోడ్, కొత్తపేట, గుంటూరు ✆9440128453 [G-597350]

■**గుంటూరులోని ప్రముఖ సంస్థ నందు** 5.00 pm-9.30 pm వరకు పార్ట్‌టైమ్‌తో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 97039 95405, 74162 23111 [G-617252]

■**ఉచిత హోటల్ మేనేజ్‌మెంట్,** 2నెలల కోర్సులు ఉచిత భోజన వసతి. అర్హతః 10 ఆపైన, వయస్సుః 18-30సం॥ సంప్ర॥ 96662 24156, 81258 94085 [G-611919]

■**గుంటూరులోని ప్రముఖ PSR డిజిటల్** నందు పనిచేయుటకు డిజైనర్, Office Boy (Male), లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. సంః 93979 73322, 98482 33854 [G-48]



■**రిటైర్డ్ ఉద్యోగులు, గృహిణులకు** P/F కార్పొరేట్‌కంపెనీలో ఉద్యోగ అవకాశం. వ:25-75సం॥,అ:ఇంటర్-PG జీతం+ కమీషన్.✆9848647051 [G-597416]

■Wanted Sales Executives experienced preferred for well renowned company Pioneer Mahindra Showroom ✆8885546828 [G-970]

■**అతి తక్కువ పెట్టుబడితో కంపెనీ నుండి పంపించే** పాత రికార్డ్స్ చూసి కొత్త రికార్డ్స్ వ్రాసి నందుకు వారం, వారం అధిక ఆదాయం పొందండి. ✆ 70320 47644. [T-2264]

■**ఉద్యోగాలు: మీ సొంత జిల్లా మండలాల్లో** D.O ఉద్యోగాలకై 10th to డిగ్రీ గల స్త్రీ/పు॥ కావలెను. జీతం 8500వేలు వెంటనే ఫోన్/ మీ పూర్తి అడ్రస్ SMS చేయండి. శ్రీనివాస గ్రూప్స్ వరంగల్ సెల్: 7893866238 [WA-545]

■ **కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో** మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ **అర్జంటుగా కావలెను.** గుంటూరు మరియు తెనాలిలో ప్రముఖ థియేటర్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ & సెక్యూరిటీ స్టాఫ్ కావలెను. ✆ 8297591999, 9985609090. [B-599193]

■ **స్వగృహ ఫుడ్స్‌లో పనిచేయుటకు** సేల్స్ బాయ్స్ & గరల్స్ కావలెను. వయస్సు : 30 సం॥రాల లోపు, Q : 10th, సంప్ర ✆ 2235350 [B-1103]

■ **ప్రముఖ కాల్‌సెంటర్‌లో పనిచేయు**టకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG మంచి జీతం. సంప : Dial Institutions ✆ 94943 78611 [B-0061]

■ **మంగళగిరి, గుంటూరులో 4 సంవత్సరాల** అనుభవం 5'8", 10th చదివిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం. PF, ESI కలవు. సంప్ర॥ ✆ 94412 39336. [B-599194]

■**బెడ్‌సైడ్ అటెండర్స్/ఆయాలు-జీ :** 7 వేలు, కుక్స్-భార్యభర్తలు/ఇద్దరు ఆడవాళ్ళుగాని జీ : 6 వేలు, నర్సు-1 జీ : 8 వేలు. అందరికీ ఫుడ్, అకామిడేషన్, M.V.P. కాలనీ ఓల్డేజ్ హోమ్ ఫోన్ : 92463 73968/70135 17158 [V- 596900]

■ **విజయవాడలోని ప్రముఖ డిజిటల్ కలర్** ల్యాబ్‌కు గుంటూరుటౌన్, నర్సరావుపేట, తెనాలిలలో పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. Q: డిగ్రీ, మంచి జీతం + ఇన్సెంటివ్స్ + అలవెన్స్. 2 వీలర్ మస్ట్, పైప్రాంతాలవారికి ప్రాధాన్యత. ✆ 83675 56999, 80961 85999 [B-576]

■ **ఇండియన్ ఆర్మీ, నేవీ, BSF, CRPF, సివిల్, రైల్వే** పోలీస్ ప్రత్యేక శిక్షణతో ఉద్యోగం పొందండి. అ॥ 8th-డిగ్రీ (ట్రైనింగ్‌లో హాస్టల్) సం॥ మార్గదర్శి డిఫెన్స్, హన్మకొండ, WGL. 9502535428 [W-596577]

■ **హైదరాబాదు 5 స్టార్ హోటల్** నందు పనిచేయుటకు క్యాటరింగ్ బాయ్స్ కావలెను. జీతం: 6 వేలు-10 వేలు. భోజనం+రూం ఫ్రీ. డై॥ జాబ్, నో ఫీజు. సంప్ర: 9440692673 [C-860763]



గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి

☞ **గుంటూరు సిటీ :** 97034 67843, 97058 28797, 97030 13015, 92904 02000

☞ **రీజినల్ సెంటర్స్ :** తెనాలి - 9010223706 ✤ రేపల్లె -9912220356 ✤ బాపట్ల - 95055 07638 ✤ నరసరావుపేట - 97018 34262 ✤ పిడుగురాళ్ల - 9010001840 ✤ మాచర్ల - 97053 46588 ✤ సత్తెనపల్లి - 9951602950 ✤ చిలకలూరిపేట -90102 03704 ✤ వినుకొండ -97054 44152 ✤ పొన్నూరు -9505507638 ✤ మంగళగిరి - 99122 20356



సాయం సంధ్య వేళ ఆకాశంలో మంగళవారం సుందర దృశ్యం ఆవిష్కృతమైంది. కొండల మాటున ఒదిగిపోతున్న సూర్యుని కాంతి రేఖలు మేఘాలను తాకుతూ ఏర్పడిన వర్ణ శోభితం ప్రకృతి ప్రేమికులను పరవశింపజేసింది. 20 నిమిషాల పాటు కనుల విందుగా సాగిన ఈ ఆనంద క్షణాలు మైమరపించాయి. మానసికోల్లాసాన్ని కలిగించాయి. –నకరికల్లు



ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలి

బాపట్ల టౌన్ : ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు, న్యాయవాది ఎన్. శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని ఏపీ మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు విధులు ఏ విధంగా నిర్వహించాలనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా చూడాలన్నారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినా, బాధ్యతా రహిత్యంగా విధులు నిర్వర్తించినా వారిపై తీసుకునే చర్యలపై క్షుణ్ణంగా వివరించారు. ఏపీ హెచ్ఆర్‌డీఏ డైరెక్టర్ చక్రపాణి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విజయవాడ అధికారి కె. శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది కె. శ్రీనివాసరావు, న్యాయవాది ఉపేంద్ర, హైకోర్టు న్యాయవాది సర్వభౌమారావు పాల్గొన్నారు.

జీవో 493ను తక్షణమే అమలు చేయాలి

లక్ష్మీపురం (గుంటూరు) : యూకలిప్టస్, సుబాబుల్ మార్కెటింగ్‌లో పోటీ పెంచడానికి పెద్ద వ్యాపారులను అనుమతిస్తూ ఇచ్చిన జీవో 493ను తక్షణమే అమల్లోకి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డే హనుమారెడ్డి డిమాండ్ చేశారు. గుంటూరులోని మార్కెటింగ్ శాఖ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ శామ్యూల్ ఆనంద్‌ను వివిధ రైతు సంఘాల నాయకులు యూకలిప్టస్, సుబాబుల్, సరుగుడు, కర్రకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా హనుమారెడ్డి మాట్లాడుతూ యూకలిప్టస్, జామాయిల్ కొనుగోలు చేసే పేపర్ మిల్లులు, వ్యాపారుల నుంచి ముందుగా బ్యాంకు గ్యారంటీలు తీసుకోవాలని అన్నారు. ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, వైఎస్సార్ రైతు వేదిక జిల్లా అధ్యక్షులు మారెడ్డి సుబ్బారెడ్డి, ఏపీ రైతు సంఘం ప్రకాశం జిల్లా నాయకులు నలమలపు అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముసునూరు రమేష్‌బాబు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

రేషన్ బియ్యం వదిలి నిందితుల పరారీ


నంబూరు రైల్వేస్టేషన్‌లో రేషన్ బియ్యం

పెదకాకాని: రేషన్ బియ్యం తరలిస్తున్న నిందితులు పోలీసులను చూసి పరారైన సంఘటన నంబూరు రైల్వేస్టేషన్‌లో చోటు చేసుకుంది. ప్రతినెలా నంబూరు రైల్వేస్టేషన్ నుంచి రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు గుంటూరు స్పెషల్ బ్రాంచి పోలీసులకు సమాచారం అందింది. ముందుగా అందిన సమాచారం మేరకు స్పెషల్ బ్రాంచి పోలీసులతో పాటు పెదకాకాని పోలీసులు దాడులు చేశారు. పోలీసులు రావడాన్ని చూసిన నిందితులు అక్కడ నుంచి పరారైయ్యారు.15 బస్తాల్లో రేషన్ బియ్యం ఉన్నట్లు పోలీసులు తహసీల్దార్ యిట్లా కిషోర్‌కు సమాచారం అందించారు. రేషన్ బియ్యంపై నిఘా పెడతామని తహసీల్దార్ తెలిపారు.

భారీ వర్షం.. పంటలకు నష్టం


రొంపిచర్ల మండలంలో వర్షానికి తడిసిన నువ్వుల పంట


నీట మునిగిన కంది పంట

- పొత్తూరు గ్రామంలో పిడుగుపాటుకు ఎద్దు మృతి
- నరసరావుపేట ప్రాంతంలో కోతకు వచ్చిన అపరాల పంటలకు నష్టం
- గుంటూరు లోతట్టు ప్రాంతాల్లోకి భారీగా చేరిన నీరు
- రొంపిచర్లలో అత్యధికంగా 57.50 మి.మీల వర్షం

సాక్షి, అమరావతి బ్యూరో: జిల్లాలో మంగళవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో జోరుగా వర్షం కురిసింది. ప్రధానంగా గుంటూరు నగరంలో కురిసిన వర్షానికి రోడ్లు జలమయ్యాయి. పలు ప్రాంతాల్లో డ్రైన్‌లు పొంగి ప్రవహించాయి. నగరంలో పలు ప్రాంతాల్లో భూగర్భ డ్రైనేజి పనుల కోసం తీసిన గుంతలోకి నీరు చేరింది. దీంతో డ్రైనేజి తీసిన ప్రాంతాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం వేళ కావడంతో ఆఫీసుల నుంచి ఇళ్లకు వెళ్లే వాహనదారులకు తిప్పలు తప్పలేదు. పాత గుంటూరు ప్రాంతంలోని నందివెలుగుల రోడ్డుతోపాటు పలు ప్రాంతాల్లోని రోడ్లులో నీరు చేరి చెరువులను తలపించాయి. డ్రైన్‌లు పొంగి ప్రవహించడంతో అరండల్‌పేట ప్రాంతంలోని రోడ్లు సైతం జలమయ్యాయి. నగరంలో కురిసిన వర్షంతో పాదచారులకు కష్టాలు తప్పలేదు. మరో రెండు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ విభాగం ఇప్పటికే అప్రమత్తం చేసింది. వర్షం ఇలానే సాగితే భూగర్భ డ్రైనేజి పనుల కోసం తీసిన గుంతలు ఉన్న ప్రాంతాల్లో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు తప్పేలా లేవు.

అపరాల పంటకు నష్టం

జిల్లాలో ప్రధానంగా నరసరావుపేట, రొంపిచర్ల ప్రాంతాల్లో మినుము, పెసర పంటలు కోత దశలో ఉన్నాయి. ఈ పంటలకు తీవ్ర నష్టం వాటిల్లనుంది. దాదాపు 5000 ఎకరాలకు పైగా మినుము, పెసర పంటలు కోత దశలో ఉన్నట్లు సమాచారం. దీంతోపాటు ప్రస్తుతం సాగులో ఉన్న పత్తి, కంది పంటకు సైతం నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో నరసరావు పేట ప్రాంతంలో సాగు చేసిన కూరగాయల పంటకు సైతం నష్టం వాటిల్లనుంది. పశ్చిమ డెల్టా ప్రాంతంలో వరి నాట్లు వేసుకొనేందుకు ఈ వర్షం ఎంతో ఉపయోగపడుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పత్తి పంటకు మేలు చేకూరుతుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. మరో రెండు రోజుల పాటు వర్షాలు ఇలానే కురిస్తే కోత దశలో ఉన్న అపరాల పంట నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు వీడీవీ కృపాదాస్ పేర్కొన్నారు. పలుప్రాంతాల్లో పంట పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు రూరల్ మండల పరిధిలోని పొత్తూరు గ్రామంలో పిడుగుపాటుకు ఎద్దు మృతి చెందింది.

జిల్లాలో వర్షం ఇలా..

జిల్లాలో అత్యధికంగా రొంపిచర్లలో 57.50 మి.మీ, సాతులూరు 47.50 మి.మీ, చిలకలూరిపేట 42 మి.మీ, నరసరావుపేట 37.75 మి.మీ, పిట్టల వానిపాలెంలో 35.50 మి.మీ, ఈపూరు 30.50 మి.మీ, దాచేపల్లె 29.00 మి.మీ, ఫిరంగిపురం 28.50 మి.మీ, గుంటూరు 27 మి.మీ మంగళవారం సాయంత్రం ఆరుగంటలకు నమోదైంది.

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి

సత్తెనపల్లి: దళితులను కించపరిచిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో చేపట్టనున్న నిరసన ప్రదర్శన, బహిరంగ సభకు సంబంధించిన కర పత్రాలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కన్వీనర్ సలగాల మృత్యుంజయరావు మాట్లాడుతూ దళిత జాతికి మంత్రి ఆదినారాయణరెడ్డి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఏపీసీఎల్సీ రాష్ట్ర కార్యదర్శి చిలుకా చంద్రశేఖర్ మాట్లాడుతూ మంత్రి ఆదినారాయణ రెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. వివిధ ప్రజా సంఘాల నాయకులు దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్, కోడిరెక్క దేవదాస్‌లు మాట్లాడారు. ప్రజా సంఘాల నాయకులు దావులూరి కోటేశ్వరరావు, దావల యేసేపు, జొన్నలగడ్డ ఆనంద్, కె.దేవానంద్, కంభంపాటి వెంకటేశ్వర్లు, జూపల్లి పాల్, జిల్లెళ్ల పాల్‌రాజ్ ఉన్నారు.


కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

కొనసాగుతున్న ఎన్జీరంగా వర్సిటీ కౌన్సెలింగ్

గుంటూరు రూరల్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం సంయుక్తాధ్వర్యంలో నిర్వహిస్తున్న బీఎస్సీ ఆనర్స్ వ్యవసాయం, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్, బీటెక్ ఫుడ్ టెక్నాలజీ, బీవీఎస్సీ, బీఎఫ్ఎస్సీ కోర్సులకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ ప్రక్రియ మంగళవారం కొనసాగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్జీరంగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ టీవీ సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ కోర్సుల ద్వారా మంచి భవిష్యత్తును పొందవచ్చన్నారు.

అనంతరం కౌన్సెలింగ్ ప్రారంభించి ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో బీసీ సి నాన్ ఫార్మర్ కేటగిరిలో 911 నుంచి 7975 ర్యాంకుల వరకూ, ఫార్మర్ కేటగిరిలో 7980–12622 వరకూ, బీసీ డి ఫార్మర్ కేటగిరిలో 7097–8493 వరకూ, బీసీ డి నాన్ ఫార్మర్‌లో 2092–6507 వరకూ, బీసీఈ నాన్ ఫార్మర్ కేటగిరిలో 1352–9344, ఫార్మర్ కేటగిరిలో 10594–17433 వరకూ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో బీసీ సి నాన్ ఫార్మర్ కేటగిరిలో 347–7899 వరకూ, బీసీ సీ ఫార్మర్ 16256–17136 వరకూ, బీసీ డీ నాన్ ఫార్మర్ కేటగిరిలో 172–5808 వరకూ, బీసీ ఈ నాన్ ఫార్మర్ కేటగిరిలో 366–6187 వరకూ, బీసీ ఈ ఫార్మర్ కేటగిరిలో 6218–8798 వరకూ, అన్ రిజర్వ్‌డ్ నాన్ లోకల్ కేటగిరిలో బీసీ సి నాన్ ఫార్మర్ కేటగిరిలో 4362–7169 వరకూ, బీసీ డి నాన్ ఫార్మర్ కేటగిరిలో 900–5156 వరకూ, బీసీ డి ఫార్మర్ కేటగిరిలో 5550–7302, బీసీ ఈ నాన్ ఫార్మర్ 1124–6985 వరకూ అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలించి సీట్లను కేటాయించారు. ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ డాక్టర్ శివశంకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం


లారీ ఓనర్ సాంబశివ మృతదేహం

జె.పంగులూరు : రోడ్డు ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం పాలైన సంఘటన జె.పంగులూరు మండలంలోని జాగర్లమూడివారిపాలెం ఫ్లైఓవర్ వద్ద మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. నరసరావుపేట నుంచి ఒంగోలుకు పశువుల దాణా తో వస్తున్న లారీ (ఏపీ 07 టీడీ 8939)కి జాగర్లమూడి వారిపాలెం ఫ్లైఓవర్ వద్దకు వచ్చేసరికి వెనుక టైరు పంక్చరైంది. లారీ యజమాని గణపతి సాంబశివ (31), డ్రైవర్ ఇంటి బత్తిన చెన్నయ్య (45) లారీని పక్కకు తీసి టైరు మారుస్తున్నారు. ఆ సమయంలో గుంటూరు నుంచి కృష్ణపట్నం పోర్టుకు పొగాకు లోడుతో వెళ్తున్న కంటైనర్ (టీఎన్ 04 ఏక్యూ 0913) సాంబశివ, చెన్నయ్యల మీదగా దూసుకెళ్లింది. దీంతో వారిద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో సాంబశివ ప్రత్తిపాడు గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, చెన్నయ్య గుంటూరు పట్టణంలోని శారదా కాలనీకి చెందిన వ్యక్తి. చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. హెడ్ కానిస్టేబుల్ సుధీర్ కేసు నమోదు చేశారు.

Portal Updates:
www.sakshieducation.com
→ Forest officers, IBPS PO Exam Material, Previous Papers
→ NABARD: Officer in Grade A, Grade B Main Exam Call Letter
→ UG Scholarships 2017 at AICTE, New Delhi

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

సాక్షి
గుంటూరు | బుధవారం |
ఆగస్టు | 23 | 2017

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు





మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందరబన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహ్‌తంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్
3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణీ

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనపావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..

N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$
2. I. $3x^2 - 16x + 21 = 0$
II. $6y^2 + 25y + 21 = 0$
3. I. $2x^5(x^{-2}) = 128$
II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$
4. I. $20x^2 - 108x + 144 = 0$
II. $25y^2 - 90y + 72 = 0$
5. I. $2x^2 + 18x + 36 = 0$
II. $y^2 - 3y - 18 = 0$
6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
a) 1200 b) 1000
c) 1205 d) 1125
e) None of these
7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
a) 6 days b) 8.1 days
c) 5.1 days d) 7 days
e) None of these
8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money did he borrow?
a) Rs. 8000
b) Rs. 10000 c) Rs. 12000
d) Rs. 9000
e) None of these
9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
a) Rs. 15000
b) Rs. 12500 c) Rs. 16000
d) Rs. 12000
e) None of these
10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
a) 10% b) 15%
c) 50% d) 0%
e) 100%
11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
a) 1000 ml b) 700 ml
c) 300 ml d) 900 ml
e) None of these
12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
e) None of these
13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
a) 2 months
b) 5 months c) 4 months
d) 3 months
e) None of these
14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
a) Rs. 600/- b) Rs. 400/-
c) Rs. 500/- d) Rs. 540/-
e) None of these

Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
a) 1045 b) 941
c) 836 d) 1254
e) None of these
16. 3, 5, 8, 12, 17, ?, 30
a) 25 b) 27
c) 22 d) 24
e) None of these
17. 1, 8, 27, 64, ?, 216, 343
a) 145 b) 160
c) 125 d) 180
e) None of these
18. 4, 6, 12, ?, 90, 315, 1260
a) 42 b) 36
c) 24 d) 30
e) None of these
19. 18, 21, 16, 23, 12, 25, ?
a) 24 b) 8
c) 14 d) 10
e) None of these



IBPS RRB Special
Quantitative Aptitude

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
$x^2 + 10x - 3x - 30 = 0$
$x(x + 10) - 3(x + 10) = 0$
$x = -10, 3$
II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
Hence, $x < y$ ***Ans: a***
2. I. $3x^2 - 16x + 21 = 0$
$3x^2 - 9x - 7x + 21 = 0$
$(3x - 7)(x - 3) = 0$
$x = 3, \frac{7}{3}$
II. $6y^2 + 25y + 21 = 0$
$6y^2 + 18y + 7y + 21 = 0$
$y = -\frac{7}{6}, -3$
Hence, $x > y$ ***Ans: b***
3. I. $2x^5 (x^{-2}) = 128$
$2x^3 = 128$
$x = 4$
II. $y^9 = \frac{y^{11}}{8}$
$8 = y^2$
$y = 2\sqrt{2}$
Hence, $x > y$ ***Ans: b***
4. I. $20x^2 - 108x + 144 = 0$
$20x^2 - 60x - 48x + 144 = 0$
$20x (x - 3) - 48(x - 3) = 0$
$x = 3, 2.4$
II. $25y^2 - 90y + 72 = 0$
$25y^2 - 60y - 30y + 72 = 0$
$5y (5y - 12) - 6(5y - 12) = 0$
$y = 2.4, 1.2$
Hence, $x \geq y$ ***Ans: d***
5. I. $2x^2 + 18x + 36 = 0$
$x^2 + 9x + 18 = 0$
$x^2 + 6x + 3x + 18 = 0$
$x(x + 6) + 3(x + 6) = 0$
$x = -6, -3$
II. $y^2 - 3y - 18 = 0$
$y^2 - 6y + 3y - 18 = 0$
$y(y - 6) + 3(y - 6) = 0$
$y = 6, -3$
Hence, $x \leq y$ ***Ans: e***
6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
$\therefore$ C = 1000
$\therefore$ Selling price
$= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
Ans: d
7. A $\Rightarrow \frac{1}{3}$ rd work in 4 days
A $\Rightarrow$ total work in
3 × 4 = 12 days.
B $\Rightarrow \frac{1}{6}$th work in 3days
B $\Rightarrow$ total work in
6 × 3= 18 days
C $\Rightarrow$ half the work in 5 days
C $\Rightarrow$ total work in
2 × 5 = 10 days
LCM of 12, 18, 10 is 180 units
A's 1 day's work = 15 units
B's 1 day's work = 10 units
C's 1 day's work = 18 units
A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
Remaining work = 180 – 129 = 51 units
B completes the remaining work in 5.1 days.
Ans: c
8. (4 years) (6 years) (5 years)
8 × 4 + 10 × 6 + 12 × 5
32 + 60 + 60 = 152%
152% ⇒ 12,160
Principle ⇒ 100%
$= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***
9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
$\therefore$ 27% ⇒ 3375
Principle ⇒ 100%
$= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***
10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
By substituing eq. (2) in (1)
3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
1.5 Ravi = 1.5 Rajesh
Ravi = Rajesh
Their earnings are equal.
Ans: d
11. In 1000 ml of mixture
Alcohol = 700 ml
Water = 300 ml
Let x ml of alcohol is mixed
According to question
$= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
Ans: a
12. 2B, 4R, 5G, 1Y
$P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
$= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***
13. A : B
3 × 4 : 5 × t
Profit ratio = $\frac{4}{5}$
$\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
t = 3 months ***Ans: d***
14. Let the cost price of article A = Rs. x
Cost price of article
$B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
Marked price of article
$A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
Marked price of article
$B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
According to question,
$\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
$\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
$\therefore x$ = Rs.500/- ***Ans: c***
15. 6, 7, 16, 51, 208, ?=1045, 6276
(+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
$\therefore$? = (208 + 1) × 5 = 1045
Ans: a
16. 3, 5, 8, 12, 17, ? = 23, 30
+2 +3 +4 +5 +6 +7
$\therefore$? = 17 + 6 = 23 ***Ans: e***
17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
$64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
$216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
$\therefore ? = 5^3 = 125$ ***Ans: c***
18. 4, 6, 12, ?=30, 90, 315, 1260
×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
$\therefore$? = 12 × 2.5 = 30
Ans: d
19. 18, 21, 16, 23, 12, 25, ?=8
+3 -5 +7 −11 +13 −17
Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
$\therefore$? = 25 – 17= 8 ***Ans: b***


తప్పెటగుళ్లు కళాకారుల ప్రదర్శన

జానపదం జనజీవన వేదం..
జానపదం జనపదం..
సజీవ స్రవంతి.. తెలుగు వారి
కళావైభవాన్ని దశదిశలా చాటిన
కళారూపాలు.. విచిత్ర వేషాలు..
తప్పిట గుళ్లు..వీరభద్ర అవతారం..
ఊగిపోతున్న పులివేషాలు..
ఒకటేమిటి దశావతారంలా
కళాకారులు ప్రదర్శించిన అంశాలు
జయహో జానపదం అనిపించాయి.

జయహో జానపదం

ఏపీ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ జానపద దినోత్సవం

కళారూపాలతో ఆకట్టుకున్న కళాకారులు

విజయవాడ కల్చరల్ : ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ జానపద దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐదు గంటల పాటు నిర్వహించిన జానపద జాత మనోహరంగా సాగింది. అటు శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఆయా ప్రాంతాల వైభవాన్ని చాటే జానపద కళారూపాలను ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది. ముందుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమ ప్రదర్శనలతో బీఆర్‌టీఎస్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ ముందు చిన్నారులు నడువగా, కళాకారులు తమ ప్రదర్శనలతో పాల్గొన్నారు.

అలరించిన ప్రదర్శనలు

నెమలికి నేర్పిన నడకలివీ అంటూ వైజాగ్‌కు చెందిన బాబ్జి బృందం నెమలి నృత్యాని ప్రదర్శించింది. శ్రీకాకుళం ప్రాంత జానపద కళారూపం తప్పెట గుళ్లు, కృష్ణాజిల్లా ముదినేపల్లికి చెందిన శంకర్ బృందం డప్పులు, తూర్పు గోదావరి జిల్లా కళాకారుల గరగలు, విజయవాడకు చెందిన కళాకారుల పులివేషాలు భేతాళ నృత్యాలు, విశాఖపట్నానికి చెందిన కళాకారులు బుట్టబొమ్మలు, ఓబులయ్య బృందం కథాకళి, మైదుకూరుకు చెందిన బండారం ఆంజనేయులు బృందం పిచ్చుకుంట్లు కథ రూపాలతో అలరించారు.


మేఘాల చాటు మామా.. మురిపెంచావే మామా అంటున్న వై.అనురాధ బృందం


ర్యాలీలో కేరళ కథాకళి నృత్య కళాకారులు

కనువిందు చేసిన నృత్యాలు

నగరానికి చెందిన పలువురు నాట్యాచార్యులు తమ బృందాలతో జానపద నృత్యాలను ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ కూచిపూడి యూత్ అంబాసిడర్ అంబిక బృందం మన పండుగలు అంశాలను మనోహరంగా నర్తించారు. సప్తా శివకుమార్ బృందం పల్లె ప్రాంతాల్లో కనిపించే జడ కోలాటం, ఉమామహేశ్వర పాత్రుడు తమిళనాడులో ప్రసిద్ధి చెందిన నాట్యం కరగ నృత్యం, నాట్యాచార్యులు శైలశీ, పద్మశ్రీ హేమంత్, జీపీకుమార్, త్రినాథాచారి తమ బృందాలతో పలు జానపద నృత్యాలను ప్రదర్శించి కనువిందు చేశారు. కార్యక్రమాలను భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ డి.విజయ భాస్కర్ ప్రారంభించారు. అతి ప్రాచీనమైన కళారూపాలను కాపాడుకోవాలని సూచించారు. భాషా సాంస్కృతిక శాఖ కళావైభవానికి కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర నాటక కళాసమితి వ్యవస్థాపకుడు కె,లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.

కళాకారులు ఫుల్.. ప్రేక్షకులు నిల్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కార్యక్రమం ప్రేక్షకులు లేక వెలవెలబోయింది.కళాకారులు, నాట్యాచార్యులు, వారి చిన్నారులు తప్ప మరెవరూ కనిపించలేదు. దీనితో పాటు ప్రేక్షకులకు ముందుగా సమాచారం ఇవ్వకపోవటం పెద్దలోటుగా కనిపించింది.


బేతాళ నృత్య కళాకారుడి ఉగ్రరూపం



కరగం నృత్యం ప్రదర్శిస్తున్న కళాకారులు

పేదల అన్నపూర్ణగా రాజన్న క్యాంటీన్

వంద రోజులు పూర్తి చేసుకున్న 'రూ.4కే భోజనం'


రాజన్న క్యాంటీన్ వద్ద భోజనం అందజేస్తున్న వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ మునగాల మల్లేశ్వరరావు తదితరులు

మంగళగిరి : పేదవాడు ఆకలితో అలమటించకూడదన్న దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశయాన్ని నెరవేర్చేందుకు ఆయన బాటలో నడుస్తున్న మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి (ఆర్కే) పట్టణంలో స్థాపించిన రూ.4కే భోజనం రాజన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తూ ముందుకు సాగిపోతోంది. మంగళవారంతో వంద రోజులు పూర్తి చేసుకుంది. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన 2014 మే 14ను స్మరించుకుంటూ ఎమ్మెల్యే ఆర్కే ఈ ఏడాది మే 14 నుంచి రాజన్న క్యాంటీన్ పేరుతో పేదలకు రూ.4కే భోజనం అందిస్తున్నారు. కూర అన్నం, పెరుగు అన్నం, కోడిగుడ్డు, వడియాలు, తాగునీటి ప్యాకెట్ ఇస్తున్నారు. రోజూ 500 మందికిపైగా భోజనం స్వీకరిస్తున్నారు. రాజన్న క్యాంటీన్ పేరుతో మొబైల్ వ్యానులో ప్రతి రోజు మధ్యాహ్నం 12 గంటలకు వచ్చే భోజనం వాహనం కోసం పేదలు ఎదురు చూస్తుండడం విశేషం.

రేడియాలజీ వైద్య విద్యార్థులకు అభినందన


వైద్య విద్యార్థులతో రేడియాలజీ వైద్యులు


గుంటూరు మెడికల్ : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి రేడియాలజీ పీజీ వైద్య విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో తమ సత్తా చూపించారు. తిరుపతిలో ఈ నెల 19, 20 తేదీలలో ఇండియన్ రేడియోలాజికల్ ఇమేజింగ్ అసోసియేషన్ ఏపీ చాప్టర్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సులో గుంటూరు రేడియాలజీ పీజీ ఫైనల్ ఇయర్ వైద్య విద్యార్థులు డాక్టర్ రేమెళ్ళ వేణుగోపాల్ పేపర్ ప్రజెంటేషన్‌లో రాష్ట్ర స్థాయిలో తృతీయ బహుమతి గెలుచుకున్నారు. సిటిస్కాన్ కొలనోస్కోపీ ఉపయోగించి పెద్దపేగుల్లో వచ్చే క్యాన్సర్, పాలిప్స్, స్ట్రిచ్చర్స్ తదితర వ్యాధులను ఏ విధంగా నిర్ధారిస్తారనే విషయాలను వివరించారు. రేడియాలజీకి చెందిన మరో ఫైనల్ ఇయర్ వైద్య విద్యార్థి డాక్టర్ బత్తుల భాస్కర్ రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో తృతీయ బహుమతి గెలుచుకున్నారు. రాష్ట్రస్థాయిలో తమ సత్తా చాటి ఆస్పత్రికి పేరు తెచ్చిన పీజీ వైద్య విద్యార్థులను మంగళవారం రేడియాలజీ వైద్య విభాగాధిపతి డాక్టర్ పార్వతీశ్వరరావు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ మంజుల, డాక్టర్ చిటితోటి కిషోర్‌కుమార్, డాక్టర్ అంకమ్మరావు, డాక్టర్ కీర్తి ఇతర వైద్యులు, వైద్య విద్యార్థులు అభినందించారు.

ఘరానా మోసగాడి అరెస్టు


నిందితుడు అబ్దుల్ బారీ


తాడేపల్లి రూరల్ : నిరుద్యోగ యువతను నమ్మించి పెద్ద పెద్ద ఫైనాన్స్ కంపెనీలలో ఉద్యోగాలు ఇప్పిస్తానని ఆధార్ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకొని, ఫైనాన్స్ కంపెనీల్లో గృహోపయోగ వస్తువులనుకొని మోసం చేసిన ఘరానా మోసగాడైన అబ్దుల్ బారీని సోమవారం పోలీసులు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. పోలీసుల కథనం ప్రకారం... తాడేపల్లి పట్టణ పరిధిలోని ఆర్ఎంఎస్ కాలనీ, ముగ్గురోడ్డు తదితర ప్రాంతాలలో 25 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ వారి వద్ద నుంచి ఆధార్ కార్డులు, ఐడీ కార్డులు, పాస్‌పోర్టు ఫొటోలు తీసుకొని విజయవాడలోని పెద్ద పెద్ద ఫైనాన్స్ కంపెనీలైన బజాజ్, క్యాపిటల్, ఫోర్డ్ లాంటి సంస్థలలో బాధితుల పేరుతో గృహోపయోగకర వస్తువులు అబ్దుల్ బారీ తీసుకొన్నాడు. అనంతరం బాధితులకు సదరు ఫైనాన్స్ కంపెనీ నుంచి నోటీసులు రావడంతో అసలు విషయం బయటకు వచ్చింది. దాంతో బాధితులందరూ పోలీసులను ఆశ్రయించారు. బజాజ్ ఫైనాన్స్, క్యాపిటల్ టవర్స్ రికవరీ ఎగ్జిక్యూటివ్‌ల సహకారంతో బాధితుల ఫిర్యాదు మేరకు అబ్దుల్‌బారీని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు తాడేపల్లి పోలీసులు తెలిపారు.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి

పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.



లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





ఎయిమ్స్ నిర్మాణం వేగవంతం

- గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు హర్షణీయం
- తాడికొండ ఆర్‌హెచ్‌సీ ప్రారంభోత్సవంలో కేంద్ర ఆరోగ్య శాఖా మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా

తాడికొండ రూరల్ :

ఎయిమ్స్ ఏర్పాటులో ఉన్న అవాంతరాలను తొలగించి, ఏడాదిలోగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. తాడికొండలో మెడికల్ కళాశాల అనుబంధంగా రూ.4 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కోన శశిధర్, మంత్రి కామినేని శ్రీనివాస్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజులతో కలిసి నూతనంగా నిర్మించిన ఆరోగ్య కేంద్రం, విద్యార్థినీ, విద్యార్థుల వసతి గృహాలు, సమావేశ మందిరాలను ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ కళాశాలలకు అనుబంధంగా గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు రూరల్ హెల్త్ సెంటర్‌ల ఏర్పాటు హర్షణీయమన్నారు.

నీట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయం పరిష్కారానికి కృషి.: మంత్రి కామినేని

నీట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది న్యాయం చేసేందుకు కృషి చేస్తామని కేంద్ర మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా హామీ ఇచ్చారని రాష్ట్ర ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాస్ తెలిపారు. ఫాతిమా మెడికల్ కళాశాలలో చదివే విద్యార్థులకు అన్యాయం



ఆర్‌హెచ్‌సీ భవనాలను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జగత్ ప్రకాష్ నడ్డా, రాష్ట్ర మంత్రి కామినేని

జరగకుండా వారికి అండగా ఉండి కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రభుత్వ, లేదా ప్రైవేటు కళాశాలల్లో చేర్చాలా అనే దానిపై ఆలోచించి తప్పకుండా న్యాయం చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, రాష్ట్ర వైద్య సేవలు మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్ లక్ష్మీపతి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ జి.సుబ్బారావు, వైస్ ప్రిన్సిపల్ ఫర్నికుమార్, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌వో రమేష్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యాం కిషోర్, రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు బండ్లమూడి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ గైర్హాజరు

తాడికొండలో ప్రారంభించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం నూతన భవనాల ప్రారంభోత్సవం కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ గైర్హాజరయ్యారు. ఎమ్మెల్యేకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే కార్యక్రమం ఖరారు చేయడంతో పాటు ముందురోజు రాత్రి చెప్పడంతో ఆయన కోపగించుకున్నట్లు సమాచారం. దీంతో ఆయనతో పాటు స్థానిక ఎంపీపీ, పలువురు టీడీపీ నాయకులు కార్యక్రమానికి డుమ్మా కొట్టారు. జెడ్పీ ఉపాధ్యక్షుడు వడ్లమూడి పూర్ణచంద్రరావుతో పాటు సర్పంచ్ మాత్రమే కార్యక్రమానికి హాజరు కావడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. టీడీపీలో ఎక్కువ శాతం క్యాడర్ గైర్హాజరైనా, వడ్లమూడి, ఆయన అనుచరులు రావడంపై పలువురు ఆసక్తికరంగా చర్చించుకోవడం గమనార్హం.

సీఎం ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన కేంద్రమంత్రి

గుంటూరు ఈస్ట్ : నగరంలోని శ్రీనివాసరావు తోట 60 అడుగుల రోడ్డులో ఉన్న ముఖ్యమంత్రి ఆరోగ్యకేంద్రాన్ని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జె.పి.నడ్డా మంగళవారం సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాల రెడ్డి ,హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్‌ఫేర్ రాష్ట్ర కమిషనర్ సుజాతశర్మ, ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ అరుణకుమారి, రాష్ట్ర ప్రోగ్రాం మేనేజర్ వాసుదేవ రావు, రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ రమేష్ ,అపోలో హాస్పటల్స్ వైస్ ప్రెసిడెంట్ రంగా సుధాకర్ డీజీఎం ఉదయ్, జేసి -2 వెంకటేశ్వర్లు, కమిషనర్ అనురాధ, జిల్లా వైద్య శాఖ ఇన్‌చార్జ్ అధికారి డాక్టర్ రమేష్ హాజరయ్యారు.

దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మోదీ

కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా

గుంటూరు రూరల్ : ప్రధాన మంత్రి మోదీ సారథ్యంలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా తెలిపారు. నగరంలోని హిందూ ఫార్మసీ కళాశాలలో బీజేపీ అర్బన్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్ప సిద్ధి నవ భారత నిర్మాణం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రస్తుతం అమలు జరుగుతున్న పథకాలన్నీ కేంద్ర ప్రభుత్వానికి చెందినవేనన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రాష్ట్రానికి ఆరోగ్య పథకాల కింద రూ.900 కోట్ల నిధులు ఇచ్చిందన్నారు.

రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది : ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం నార్త్ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ ఒక పక్క మోదీ అవినీతి రహిత దేశంగా దేశాన్ని



సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జయ ప్రకాష్ నడ్డా పక్క మంత్రి కామినేని శ్రీనివాస్, బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

తయారు చేసేందుకు నిరంతరం కృషి చేస్తుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అవినీతి రోజురోజుకు పెరిగిపోతూ ఉందని వాపోయారు. వైజాగ్‌లో ఇప్పటికే పలు కుంభకోణాలను బయటకు తీశానని, మరిన్ని త్వరలో తీస్తానన్నారు. తొలుత హిందూ ఫార్మసీ కళాశాలలో ఏర్పాటుచేయనున్న ధన్వంతరి డ్రగ్ టెస్టింగ్ లేబొరేటరీకి కేంద్ర మంత్రి నడ్డా శంకుస్థాపన చేశారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు మన్నవ రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

జ్ఞాన సముపార్జన ద్వారానే నూతన ఆవిష్కరణలు

ఎ.పి.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో కె.వి.సత్యనారాయణ



మాట్లాడుతున్న ఎ.పి.స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో కె.వి.సత్యనారాయణ

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): విద్యార్థులు జ్ఞానసముపార్జన ద్వారానే నూతన ఆవిష్కరణలు చేయడం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సీఈవో కె.వి.సత్యనారాయణ అన్నారు. పి.బి.సిద్ధార్థ ఆడిటోరియంలో మంగళవారం ఉదయం ఇన్నోవేషన్ మేనేజ్‌మెంట్ అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ సెమినార్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగాభివృద్ధి కేవలం రెండు శాతమే ఉందని, అందుకు కారణం పరిశ్రమలకు కావాల్సిన నైపుణ్యం కలిగిన వారు లేకపోవడమేనని చెప్పారు. చాలా మంది విద్యార్థుల్లో ఏదో ఒక సంస్థలో చేరి ఉద్యోగం చేద్దామనుకుంటున్నారే కాని, వారే ఒక కంపెనీని స్థాపించి పదిమందికి ఉద్యోగం కల్పిద్దామనే ఆలోచన చేయడం లేదన్నారు. దక్షిణ కొరియాలో 98 శాతం, అమెరికాలో 52 శాతం నైపుణ్యాభివృద్ధి వుంటే మన దేశంలో కేవలం రెండు శాతం మాత్రమే ఉందన్నారు. మన దేశంలో 15-29 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు 30 శాతం మంది ఉన్నారని, వారికి నైపుణ్యాలు లేకపోవడం వల్ల ఉద్యోగం లభించడం లేదని వివరించారు. ఏపీ ఇన్నొవేషన్ సొసైటీ వైస్ ఛైర్మన్ వి.వల్లీ కుమారి మాట్లాడుతూ నేటి యువతలో వేల కొద్ది ఆలోచనలు ఉన్నాయని వాటిలో సమాజానికి మేలు చేసే వాటికి మెరుగులు దిద్ది ఆచరణలో పెట్టాలన్నారు. ప్రభుత్వ సలహాదారు(ఎన్ఆర్‌టి ఎఫైర్స్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్స్) డాక్టర్ వి.రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం యువతలో ఇన్నోవేషన్ కన్నా ఇమిటేషన్ ఎక్కువైందన్నారు. సదస్సుకు సిద్ధార్థ అకాడమీ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. స్టార్టప్స్ స్విడ్ సంస్థ సీఈవో శీలం శ్రీకృష్ణ, కళాశాల డీన్ రాజేష్ సి.జంపాల, డైరెక్టర్ బాబూరావు, ప్రిన్సిపల్ రమేష్‌తో పాటుగా బీబీఏ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు సమర్పించిన పత్ర సమర్పణలతో ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు.

29 నుంచి కేఎల్‌యూలో అంతర్జాతీయ సదస్సు

గాంధీనగర్(విజయవాడ) : సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో కేఎల్ యూనివర్శిటీలో ఈనెల 29నుంచి 31వరకు మూడురోజుల పాటు ఓపెన్ ఇన్నోవేషన్ ఫోరం నిర్వహిస్తున్నట్లు యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కెలే హాస్ స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ , ఫోరం ఛైర్మన్ సోలమన్ డార్విన్ చెప్పారు. యూనివర్శిటీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేఎల్ యూనివర్శిటీ, యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా సంయుక్త ఆధ్వర్యంలో ఫోరం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఓపెన్ ఫోరం లక్ష్యాలను, సదస్సులో చర్చించనున్న అంశాలను వివరించారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని డిజిటల్ రూపంలో అందజేయాల్సిన అవసరం ఉందన్నారు. కేఎల్ యూనివర్శిటీ ఉపకులపతి డా. ఎల్ఎస్ఎస్ రెడ్డి మాట్లాడుతూ సదస్సులో గ్రామీణాభివృద్ధికి అవసరమైన 8 కీలక అంశాలను చర్చిస్తామన్నారు. ఫోరం చివరిరోజు 31న సీఎం చంద్రబాబు హాజరవుతారని తెలిపారు. అనంతరం ఫోరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యూనివర్శిటీ రిజిస్ట్రార్ టి ఉమామహేశ్వరరావు, ఎం కిషోర్‌బాబు, డీన్ శ్రీకాంత్, రాజశేఖర్ పాల్గొన్నారు.

మిక్కినేని కార్తీక్‌ను అభినందించిన కేంద్ర మంత్రి నడ్డా



మిక్కినేని కార్తీక్‌ను అభినందించి మాట్లాడుతున్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా

గుంటూరు ఎడ్యుకేషన్ : స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ప్రొఫెసర్‌గా నియమితులైన నగరానికి చెందిన మిక్కినేని కార్తీక్‌ను కేంద్ర వైద్యారోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా అభినందించారు. మంగళవారం గుంటూరు నగరంలో ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన కేంద్ర మంత్రి జేపీ నడ్డాను అమరావతిరోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో మిక్కినేని కార్తీక్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్తీక్‌ను కళాశాల కరస్పాండెంట్ జూపూడి రంగరాజు కేంద్ర మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్‌లకు పరిచయం చేశారు.

ఆరోగ్యకర జీవన విధానం అవశ్యం

రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ

లబ్బీపేట(విజయవాడ తూర్పు) : యువత ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఏపీ ఛైర్‌పర్సన్ రేచల్ ఛటర్జీ అన్నారు. బెంజిసర్కిల్ సమీపంలోని మారీస్ స్టెల్లా కళాశాల రెడ్‌రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రేచల్ ఛటర్జీ మాట్లాడుతూ రాష్ట్రంలో 2015-16 సంవత్సర గణాంకాల ప్రకారం గుంటూరు జిల్లాలో అత్యధికంగా 3,781 హెచ్ఐవీ కేసులు నమోదు కాగా, తూర్పుగోదావరిజిల్లాలో 3,538, కృష్ణాజిల్లాలో 2693 కేసులు నమోదైనట్టు తెలిపారు. సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ మహిళలకు హెచ్ఐవీ సోకడం వలన సంభవించే పరిణామాలు, వ్యాధి తీవ్రత తదితర అంశాల గురించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ రేఖ మాట్లాడుతూ యువర్ ఫ్యూచర్ ఈజ్ ది కీ స్టడీ డ్రగ్ ఫ్రీ అనే నినాదంతో విద్యార్థినులకు ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగించేందుకు, నివారణలో యువతను భాగస్వాములను చేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అకడమిక్ గైడెన్స్ ఆఫీసర్ డాక్టర్ ఇళ్ల రవి, శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ ఎ శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులకు దంత వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న రేచల్‌చటర్జీ, చిత్రంలో డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ సమరం తదితరులు

విద్యార్థినులకు ఉచిత దంత పరీక్షలు

శ్రీధర్ ఓరల్ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. దంత వ్యాధులపై విద్యార్థినులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో రెడ్‌రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ నిత్యజీవప్రద, సభ్యులు సుప్రియ, గ్లోరి, రత్నకుమారి పాల్గొన్నారు.

పత్తిలో రసం పీల్చే పురుగుల యాజమాన్యం

- నివారణకు రైతులు జాగ్రత్తలు పాటించాలి
- గట్లపై కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలి
- గులాబి పురుగుతో అప్రమత్తంగా ఉండాలి


ఏవో ఆదినారాయణ


పూత దశలో ఉన్న పత్తి పంట

పిడుగురాళ్ల : ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లా వ్యాప్తంగా పత్తి సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఏడాది మిర్చి పంట ధరలు భారీగా పడిపోవడంతో రైతులు ఈ ఏడాది ఎక్కువగా పత్తి పంటపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే జిల్లా వ్యాప్తంగా 20 శాతం అదనంగా పత్తి పంటను రైతులు వేశారు. ఈ పంటలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పిడుగురాళ్ల ఏవో ఆదినారాయణ సూచనలు, సలహాలు అందించారు. ప్రధానంగా పైరు వేసిన దగ్గరి నుంచి 20, 40, 60 రోజుల్లో పంట ఎదుగుదలను రైతులు జాగ్రత్తగా పరిశీలించాలి. పత్తి పంటలో వచ్చే సమస్యలు, వాటి నివారణలు ఈ విధంగా ఉన్నాయి.

» తెల్ల, పచ్చదోమలు ఈ దశలో ఎక్కువగా పత్తి పంటకు సోకుతాయి. ఇవి ఆకుల కిందకు చేరి రసం పీల్చి మొక్కలను నాశనం చేస్తాయి. వీటి నివారణకు 50 కిలోల నూనె తీయని వేప కషాయాన్ని పది లీటర్ల నీటిలో ఒక రోజు నానబెట్టి తర్వాత వడబోసి తర్వాత వచ్చే రసంతో ఒక ఎకరాకు పిచికారి చేయాలి. మరింత ఉధృతంగా ఉంటే మోనోక్రోటోఫాస్ లీటరు నీటిలో 2 ఎంఎల్ కలిపి పిచికారి చేస్తే వీటి నివారణ జరుగుతుంది. వీటితో పాటు పైరుపై 20,40,60 రోజుల్లో ఇమిడాక్లోఫిడ్ 1:4, మోనోక్రోటోఫాస్ 1:1 నిష్పత్తిలో లేత కాండాలపై బ్రష్‌తో రాస్తే వీటి నివారణ చేయవచ్చు. ఉధృతి మరీ ఎక్కువగా ఉంటే పసుపు రంగు డబ్బాలకు జిగురు పూసి పొలంలో ఏర్పాటు చేస్తే రంగులకు ఆకర్షించబడి జిగురుకు అంటుకుంటాయి. ఇలా కూడా నివారించవచ్చు.

గులాబీ రంగు పురుగు రాకుండా తీసుకోవాల్సిన చర్యలు


పత్తి పంటను ఆశించే గులాబీ రంగు పురుగు

గులాబి రంగు పురుగు ఉధృతిని తగ్గించేందుకు లింగాకర్షణ బుట్టలు ఎకరానికి ఐదు ఏర్పాటు చేయాలి. ఈ పురుగుల పట్ల రైతులు రోజూ పర్యవేక్షణ చేయాలి. ఒక్కో బుట్టలో పది రెక్కల పురుగులు(తల్లి పురుగులు) పడితే వాటిపై సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి. నూలాన్ లీటరు నీటిలో రెండు మిల్లీలీటర్లు, క్లోరోఫైల్ ఫాస్ లీటరు నీటికి రెండు ఎంఎల్ కలిపి పిచికారి చేయాలి. గులాబి రంగు పురుగు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలంటే రైతులు వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి.

పూత రాలకుండా తీసుకోవాల్సిన చర్యలు

బోరాన్ లీటరు నీటిలో రెండు గ్రాములు పిచికారి చేయాలి. సూక్ష్మ పోషకాలైన మెగ్నీషియం, ఐరన్ లోపాల వల్ల కూడా పూత రాలుతుంది. వీటి నివారణకు మెగ్నీషియం సల్ఫేడ్ రెండు గ్రాములు, టెర్రస్ సల్ఫేడ్ రెండు గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.


పిండి నల్లి పురుగు నివారణకు చర్యలు

పిండి నల్లి ప్రధానంగా పొలంలోని గట్లపై మొలిచే కలుపు మొక్కలైన వయ్యారిభామ, పాయలాగు వంటి వాటి వల్ల వస్తాయి. రైతులు వాటిని పీకి తగలబెట్టాలి. నివారణ కోసం క్రొఫినోఫాస్ లీటరు నీటిలో మూడు మిల్లీలీటర్లు, లేక ఎస్పేట్ లీటరు నీటికి రెండు గ్రాముల చొప్పున 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేస్తే నివారించవచ్చు.

శనగపచ్చ పురుగు నివారణకు చర్యలు

శనగపచ్చ పురుగు నివారణకు లింగాకార్షణ బుట్టలు ఏర్పాటు చేసి గులాబీ రంగు పురుగులను ఎలా నిర్మూలిస్తామో వీటిని కూడా అలాగే నిర్మూలించాలి. ఎస్పేట్ 1.5 గ్రాములు, థయోడి కార్బ్ 1.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేస్తే మంచి ఫలితం వస్తుంది.

పొగాకు లద్దె పురుగు నివారణకు చర్యలు


పత్తి ఆకుల్లో తిరుగుతున్న లద్దె పురుగు

లీటరు నీటికి నొవాల్యూరాన్ లేక, ఎకరానికి పది కిలోల తౌడు, రెండు కిలోల బెల్లం, 750 మిల్లీ లీటర్ల క్లోరోఫైడోఫాస్ కలిపి తగినన్ని నీరు కలిపి చిన్న చిన్న ఉండల్లా చేసుకుని సాయంత్రం సమయంలో పొలంలో చల్లితే ఈ పొగాకు లద్దె పురుగు నివారించవచ్చు.

పేదల కోసమే ఇంప్లాంట్ల ధరల తగ్గింపు

కేంద్ర మంత్రి జేపీ నడ్డా


ఇంప్లాంట్ల ధరల తగ్గింపు గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి జేపీ నడ్డా, రాష్ట్ర మంత్రి కామినేని శ్రీనివాస్ తదితరులు


లైబ్రరీ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి జే.పీ.నడ్డా, పక్కన ఎమ్మెల్యేలు రావెల కిషోర్‌బాబు, విష్ణుకుమార్‌రాజు

గుంటూరు మెడికల్: సామాన్యులకు సూపర్‌స్పెషాలిటీ వైద్యం చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో ప్రధాని నరేంద్ర మోదీ కీళ్ళ మార్పిడి ఆపరేషన్‌లకు వినియోగించే ఇంప్లాంట్ల ధరలను తగ్గించారని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా చెప్పారు. మంగళవారం గుంటూరు హిందూ ఫార్మసీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రముఖ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ బూసి రెడ్డి నరేంద్రరెడ్డి సవరించిన ఇంప్లాంట్ల ధరలపై రూపొందించిన గోడ పత్రులను మంత్రి ఆవిష్కరించారు. తనకు జరిగిన మోకీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలో డాక్టర్ నరేంద్రరెడ్డి కీలక పాత్రపోషించారని, జీజీహెచ్‌లో ఉచితంగా మోకీళ్ళ మార్పిడి ఆపరేషన్లు చేస్తూ ఇంప్లాంట్లను సైతం అందజేస్తున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నడ్డాకు వివరించారు. డాక్టర్ నరేంద్రరెడ్డి మాట్లాడుతూ ఆయా కంపెనీలను బట్టి ఒక్కో ఇంప్లాంట్‌కు రూ. 25 వేల నుంచి రూ. లక్ష వరకు తగ్గించిన విషయం అందరికీ తెలిసేలా గోడ ప్రతులను రూపొందించడంపై మంత్రులు డాక్టర్ నరేంద్రరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆకుల సత్యనారాయణ, విష్ణుకుమార్ రాజు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ ఆర్.లక్ష్మీపతి, బీజేపీ అధికారప్రతినిధి జూపూడి రంగరాజు పాల్గొన్నారు.

దంత వైద్య కళాశాలలో లైబ్రరీ ప్రారంభం

గుంటూరు మెడికల్ : మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం పేరుతో పొత్తూరు గ్రామంలోని కేర్ డెంటల్ కాలేజ్, ఆసుపత్రిలో నిర్మించిన లైబ్రరీని మంగళవారం కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జే.పీ.నడ్డా ప్రారంభించారు. కళాశాల ఆడిటోరియానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు విష్ణుకుమార్‌రాజు, రావెల కిషోర్ బాబు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ లక్ష్మీపతి, కేర్ డెంటల్ కాలేజ్ ఫౌండర్ చైర్మన్ సయ్యద్ రసూల్, ప్రిన్సిపల్ నల్లూరి సుబ్బనాయుడు, డైరెక్టర్ సమీనా పాల్గొన్నారు.

మానవతా దృక్పథంతో వైద్యసేవలందించాలి

గుంటూరు మెడికల్ : వైద్యులు మానవతా దృక్పథంతో రోగులకు వైద్యసేవలను అందించాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా అన్నారు. గుంటూరు వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో మంగళవారం వైద్యులు, వైద్య విద్యార్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్యులు వ్యాధులు రాకుండా ముందస్తుగా ప్రజలకు అవగాహన కల్పించి సూచనలు అందజేయాలని తెలిపారు. వైద్య రంగం బలోపేతం చేసేందుకు ఎవరైనా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫేస్‌బుక్, ట్విట్టర్ల ద్వారా తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తే వాటిని పరిగణనలోకి తీసుకుని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. వైద్యుల సంఘం నేతలు, వైద్య విద్యార్థి సంఘం నేతలు పలు సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డి, విశాఖ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, డీఎంఈ డాక్టర్ సుబ్బారావు, అకడమిక్ డీఎంఈ డాక్టర్ బాబ్జి, గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు తదితరులు మాట్లాడారు. అనంతరం కేంద్ర మంత్రి నడ్డాను వైద్య అధికారులు, వైద్యుల సంఘం నేతలు ఘనంగా సన్మానించారు.

రాజధాని- రాయలసీమ రైల్వే లైన్‌కు మట్టి నమూనా పరీక్షలు

- నరసరావుపేట- సత్తెనపల్లి మధ్య నూతనంగా రైల్వే లైన్
- మట్టి నమూనాలు సేకరిస్తున్న సిబ్బంది


జొన్నలగడ్డ సమీపంలో మట్టి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

నరసరావుపేట రూరల్ : రాజధాని అమరావతికి రాయలసీమకు అనుసంధానం చేసే రైల్వే మార్గంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఇందులో భాగంగా సత్తెనపల్లి– నరసరావుపేట రైల్వే మార్గాన్ని ఏర్పాటుచేసేందుకు సర్వే నిర్వహిస్తున్నారు. ట్రాక్ ఏర్పాటు చేసే మార్గంలో మట్టి నమూనాలను సేకరించే పనిని ప్రస్తుతం చేపట్టారు. నరసరావుపేట సమీపంలోని జొన్నలగడ్డ, ఇస్సప్పాలెం ప్రాంతాల్లో గత రెండు రోజులుగా ఇంజినీర్లు సర్వే చేపట్టి మట్టి నమూనాలను సేకరిస్తున్నారు. ఈ మార్గంలోని వాగులు, చెరువులు, కాలువలు ఉన్న ప్రాంతాల్లో ఈ మట్టిని సేకరిస్తున్నారు. భూమి గట్టితనాన్ని బట్టి ట్రాక్‌కు అవసరమైన వ్యయాన్ని అంచనా వేయనున్నారు. గత రైల్వే బడ్జెట్‌లో రాయలసీమకు రాజధానిని అనుసంధానం చేసే మార్గం పనుల సర్వేకు పాలనాపరమైన అనుమతి లభించింది. అమరావతి నుంచి పెదకూరపాడు వరకు, సత్తెనపల్లి నుంచి నరసరావుపేట వరకు నూతనంగా రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకోసం భూములను సేకరించాల్సి ఉంది. ఎంత భూమి అవసరం, ఎక్కడెక్కడ వంతెనలు, లోలెవల్ బ్రిడ్జిలు, ఓవర్ బ్రిడ్జిలు అవసరమవుతాయో అంచనా వేసి నివేదిక రూపంలో రైల్వే శాఖకు అందించనున్నారు. ఈ అంచనాల ఆధారంగానే బడ్జెట్‌లో నిధులను కేటాయించే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయి. తమిళనాడుకు చెందిన సిబ్బంది మట్టి పరీక్షలు నిర్వహించే పనుల్లో పాల్గొంటున్నారు. నరసరావుపేట – సత్తెనపల్లితో పాటు పెదకూరపాడు– అమరావతిల మధ్య కూడా మట్టి పరీక్షల పనులు నిర్వహిస్తున్నారు.

పత్తిలో గులాబీ రంగు పురుగుతో జాగ్రత్త

- ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ వి.దామోదర్ నాయుడు

సాక్షి, అమరావతి బ్యూరో : పత్తి సాగులో గులాబీ రంగు పురుగు ఉనికిని గుర్తించి, దాని నివారణకు చర్యలు చేపట్టాలని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి డాక్టర్ వి.దామోదర్ నాయుడు సూచించారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు, కేంద్రియ పత్తి పరిశోధన సంస్థ నాగపూర్, వ్యవసాయ శాఖ పత్తిలో గులాబీ రంగు పురుగు యాజమాన్యంపై వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన సంచాలకుడు డాక్టర్ ఎం.వి.వి.నాయుడు అధ్యక్షతన గుంటూరులోని ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ హాలులో మంగళవారం సదస్సు నిర్వహించారు. ఉప కులపతి మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ రైతుల్లో గులాబీ రంగు పురుగు గురించి అవగాహన, యాజమాన్య చర్యలు, శిక్షణ చర్యలు, డయాగ్నస్టిక్ సర్వేలు, సమాచార ప్రతులు, చేతి ప్రతులు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంటల్లో గులాబీ రంగు ఉద్ధృతి, ఉనికిపై ప్రతి వారం రైతులకు సంక్షిప్త సందేశాలు పంపనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లోని పత్తి పరిశోధన శాస్త్రవేత్తలు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని ఏరువాక, కృషి విజ్ఞాన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు, విత్తన, పురుగు, తెగుళ్ల కంపెనీ ప్రతినిధులు డాక్టర్ రమేష్‌బాబు, డీన్ అగ్రికల్చరల్, డాక్టర్ ఎ.హెచ్.ప్రకాష్, కాటన్‌ప్రాజెక్టు కో ఆర్డినేటర్, వి.శ్రీధర్ జేడీఏ వ్యవసాయ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు. గత సంవత్సర అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం గులాబి రంగు పురుగుల నివారణకు చేపట్టాలిస్న చర్యలపై చర్చించారు. మన రాష్ట్రంలో పత్తి పైరు 20 నుంచి 60 రోజుల దశలో ఉందని, ఇప్పటి వరకు గులాబీ రంగు ఉనికి పెద్దగా లేదని సమీక్షలో పేర్కొన్నారు. కాని పక్క రాష్ట్రాల్లో ముందస్తుగా వేసిన పత్తి పైరులో ఈ పురుగు ఉండడం వల్ల జాగ్రత్త పడాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ, వివిధ కంపెనీల వారు సబ్సిడీ మీద లింగాకార బుట్టలను నెలాఖరులోగా రైతులకు అందించాలన్నారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పత్తి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.రత్న కుమారి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం పత్తి శాస్త్రవేత్త డాక్టర్ సుదర్శన్ తెలుగు రాష్ట్రాల్లోని పత్తి పైరు పరిస్థితిని విశ్లేషించారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ దుర్గాప్రసాద్ గులాబి రంగు జీవిత చరిత్రను యాజమాన్యానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ప్రాంతీయ పరిశోధన క్షేత్రం సహాయ సంచాలకులు డాక్టర్ పి.రత్న ప్రసాద్ వందన సమర్పణతో ముగిసింది.



గులాబీ రంగు పురుగు బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ దామోదర్ నాయుడు, శాస్త్రవేత్తలు

నవోదయ ఆరో తరగతిలో 21 మందికి అవకాశం

మద్దిరాల (చిలకలూరిపేట రూరల్) : కేంద్ర ప్రభుత్వ విద్యాలయమైన జవహర్ నవోదయలో 2017–18 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి విద్యను అభ్యసించే విద్యార్థులకు ఈ ఏడాది జనవరి 8న నిర్వహించిన ప్రవేశ పరీక్షా వెయిటింగ్ లిస్ట్ జాబితాను విద్యాలయ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె.బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు. మద్దిరాల గ్రామంలోని విద్యాలయ ఆవరణలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్ర మానవ వనరుల మంత్రిత్వ శాఖ పరిధిలోని విద్యాలయానికి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లోని 17 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించామని, 80 సీట్లకు 4,139 మంది విద్యార్థులు పరీక్ష రాశారని తెలిపారు. గత జూన్ 25న ప్రవేశానికి ఎంపికైన 80 మంది విద్యార్థుల వివరాలు హాల్‌టికెట్ నంబర్లతో వెల్లడించామన్నారు. వారిలో 21 మంది అడ్మిషన్‌లు పొందలేదన్నారు. సంబంధిత ఖాళీలను భర్తీ చేసేందుకు మరో 21 మంది నంబర్లు పేర్కొంటున్నామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు వెంటనే విద్యాలయంలో అడ్మిషన్ అప్లికేషన్ పొంది అందించాలని తెలిపారు. అర్హత పొందిన విద్యార్థుల హాల్ టికెట్ నంబర్‌లు ఈ విధంగా ఉన్నాయన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపల్ కె.బ్రహ్మానందరెడ్డి

హాల్ టికెట్ నంబర్లు

ఎ00537, ఎ00653, ఎ00666, ఎ03117, బి00739, బి05140, ఈ00608, ఈ02515, జి02590, ఐ02611, ఐ04337, జె02917, జె05030, ఎల్05344, ఎం00226, ఎం01198, ఎన్00954, ఎన్04164, కె02636, ఎల్03676.

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో

క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక



భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న CD అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన **ఫోన్ నంబరు: 9010203717.**



సెల్ తడిస్తే ఫికర్ వద్దు.. జాగ్రత్తలు అద్దు!

పాత గుంటూరు : నిత్య జీవితంలో మానవుడికి మొబైల్ ఫోన్ లేందే కాలంగడవని పరిస్థితి కొనసాగుతోంది. నేటి ఆధునిక సమాజంలో మనిషి భోజనం చేయకుండా ఉండవచ్చేమో కానీ.. మొబైల్ ఫోన్ లేకుండా ఉండలేకపోతున్నాడంటే అతిశయోక్తి కాదు. బయటకు వెళ్లిన సమయంలో వర్షం వస్తే మన వెంట ఉండే మొబైల్ ఫోన్ తడిసి పాడైపోయే అవకాశం ఉంటుంది. వర్షంలో బయటకు వెళ్లే వారు మొబైల్ ఫోన్ విషయంలో తప్పనిసరిగా కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంది. పొరబాటున మొబైల్ ఫోన్ తడిస్తే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. స్మార్ట్ ఫోన్‌ను ఎలా శుభ్రం చేసుకోవాలి.. తదితర ప్రశ్నలకు నిపుణుల సూచనలు తెలుసుకుందాం.

రక్షణ కవచాల ఏర్పాటు తప్పనిసరి

వర్షాకాలం బయటకు వెళ్లే సమయంలో వర్షానికి మొబైల్ తడవకుండా ఉండేందుకు ఫోన్‌కు రక్షణ కవచాలను (సెల్ కవర్స్)ను ఏర్పాటు చేసుకోవాలి. వర్షంలో బయలుదేరాల్సి వస్తే సెల్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం. వర్షంలో తడిస్తే సెల్ ఫోన్‌ను ఆన్ చేయకుండా చార్జింగ్ పెట్టరాదు.

పనితీరు చెక్ చేసుకోవాలి

- వర్షానికి మొబైల్ ఫోను తడిచినట్లు భావిస్తే మీ డివైజ్ పనితీరు ఎలా ఉందో ముందుగా తెలుసుకోవాలి. ఈ సమయంలో కీ ప్యాడ్ ఉన్న మొబైల్ అయితే బటన్లను ఎక్కువగా ప్రెస్ చేయరాదు. అనంతరం మొబైల్ ఫోన్ నుంచి బ్యాటరీని వేరుచేయండి. ఇలా చేయడం వల్ల షార్ట్ సర్క్యూట్ బెడద తగ్గుతుంది.
- కీప్యాడ్ ప్యానల్‌ను వేరుచేయడం. ఫోన్ లోని సిమ్, మెమరీ కార్డును వేడి చేసి పొడి టవల్ తీసుకుని తడి ఉన్న ప్రదేశాన్ని డ్రై చేయాలి.
- తడి అయిన ప్రదేశం ఆరిన అనంతరం ఫోన్‌ను 24 గంటల పాటు బిగుతైన ఎయిర్ కంటైనర్‌లో ఉంచాలి. ఫోన్ పూర్తిగా ఆరినట్లు అనిపిస్తే బ్యాటరీని జత చేసి స్విచ్ ఆన్ చేయాలి.

స్మార్ట్ ఫోన్ విషయంలో..

- స్మార్ట్ ఫోన్ స్క్రీన్‌పై తడి కనిపిస్తే ముందుగా సెల్ స్విచ్ ఆఫ్ చేయాలి.
- బ్యాటరీ, మెమరీ కార్డు, సిమ్ కార్డులను వేరు చేయాలి.
- మొదట బ్యాటరీని ఆరబెట్టాలి.
- కంప్యూటర్, టీవీలకు సమీపంలో తడిచిన సెల్‌ఫోన్‌ను ఉంచరాదు.
- స్పీకర్లు, రిసీవర్లలో నీరు వెళ్లే అవకాశం ఉంటుంది.
- వీటిలో తడి పూర్తిగా ఆరిన అనంతరమే బ్యాటరీని జత చేయాలి.
- వర్షంలో సెల్ ఫోన్‌తో ప్రయాణిస్తుంటే ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడం ఉత్తమం.
- ఫోన్ కవర్లు మార్కెట్‌లో రూ.10 నుంచి రూ.200 వరకు లభిస్తున్నాయి.

టచ్ స్క్రీన్ విషయంలో అప్రమత్తత అవసరం

- స్మార్ట్ ఫోన్, టాబ్లెట్ పీసీలను ఉపయోగించే వారు తరచూ స్క్రీన్ క్లీనింగ్ విషయంలో అప్రమత్తత పాటించాల్సి ఉంది. లేకుంటే టచ్ స్క్రీన్ మన్నిక కోల్పోయే అవకాశం ఉంది.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు డిస్టిల్డ్ వాటర్ లేదా వైట్ వెనిగర్‌ను ఉపయోగించాలి. లేనిపక్షంలో క్లీనింగ్ కిట్‌తో వచ్చిన సొల్యూషన్‌తో క్లీన్ చేయవచ్చు.
- స్క్రీన్‌ను శుభ్రం చేసేందుకు కఠిన రసాయనాలు, ఆల్కహాల్ ఆధారిత పదార్థాలను వినియోగించరాదు.
- శుభ్రం చేసేందుకు మైక్రోఫైబర్ క్లాత్‌ను మాత్రమే వాడితే మంచిది. ఇవి మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి.
- స్క్రీన్ క్లీనింగ్‌కు గరుకు బట్టలు, పేపర్ టవల్స్, టిష్యూ పేపర్స్ వంటి వాటిని ఉపయోగించకండి. చేతులతో స్క్రీన్‌పై బలంగా రాపిడి చేయరాదు. వీటిని ఉపయోగించినట్లయితే స్క్రీన్‌పై గీతలు పడే అవకాశం ఉంది.



వేదం.. అణువణువున నాదం!

దక్షిణ భారతదేశంలోని ప్రముఖ శైవక్షేత్రంగా భాసిల్లుతున్న కోటప్పకొండ వేదఘోషతో ప్రతిధ్వనిస్తోంది. చతుర్వేదాలు అభ్యసించే విద్యార్థులతో కోటయ్య సన్నిధి కళకళలాడుతోంది. వేదాలతో పాటు పలు రకాల సూక్తాలు, ధర్మశాస్త్రాలను ఇక్కడ బోధిస్తున్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన విద్యార్థులు ఇక్కడ లయబద్ధంగా ఉచ్ఛరించే వేద మంత్రాలతో ఈ ప్రాంతం పులకిస్తోంది. బ్రహ్మాది దేవతలకు మంత్రోపదేశం చేసిన మేధోదక్షిణామూర్తి కొలువైన కోటప్పకొండ వేద ప్రతిధ్వనితో దేదీప్యమానంగా వెలుగొందుతోంది.



కోటప్పకొండలో వేద పాఠశాల భవనం

- నిర్మలయా ప్రశాంతాయ దక్షిణమూర్తయే నమః
- వేద ఘోషతో ప్రతిధ్వనిస్తున్న కోటప్పకొండ
- టీటీడీ ఆధ్వర్యంలో వేద పాఠశాల నిర్వహణ
- స్మార్త, ఆగమ విద్యాబోధన

నరసరావుపేట రూరల్ : తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోటప్పకొండ దిగువభాగంలో వేదపాఠశాలను నిర్వహిస్తున్నారు. మూడేళ్ల క్రితం కోటప్పకొండలో కొలువై ఉన్న త్రికోటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలోనే పాఠశాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఏడాది కొండ దిగువన పక్కా భవనాల నిర్మాణం పూర్తిచేయడంతో అందులో వేదపాఠశాల సాగుతోంది. 16 మంది విద్యార్థులతో ప్రారంభమైన వేదపాఠశాల నేడు 60 మంది విద్యార్థులతో అలరారుతోంది.

నాలుగు విభాగాల్లో వేద విద్య..

వేద పాఠశాలలో నాలుగు విభాగాల్లో విద్యార్థులకు వేదాలను బోధిస్తున్నారు. కృష్ణయజుర్వేదం, యజుర్వేదస్మార్తం, శైవాగమం, సంస్కృతంలో విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నారు. వేద విద్యను వ్యాప్తిచేయడంలో భాగంగా టీటీడీ ఆధ్వర్యంలో రాష్ట్ర నలుమూలలా వేద విద్యాలయాలు ఏర్పాటు చేశారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల ఆసక్తి ఉన్న అభ్యర్థులు వేద విద్యకు అర్హులుగా నిర్ణయించి అందుకు తగిన ఏర్పాటు చేశారు. ఆయా విభాగాల్లో శిక్షణ పొందిన ధర్మవీరులు దేశ నలుమూలల ఆధ్యాత్మికత వ్యాప్తికి కృషి చేస్తారు. ఆలయ ప్రతిష్టలు, దైవపూజలు, శాంతి కల్యాణాలకు సంబంధించి శైవాగమాన్ని బోధిస్తారు. మనిషి పుట్టుక మొదలుకొని గిట్టిన అనంతరం నిర్వహించే క్రతువులను స్మార్తంలో చెబుతారు.



వేదాలు వల్లెవేస్తున్న చిన్నారులు

విద్యార్థులకు సకల సౌకర్యాలు..

వేదపాఠశాలలో చేరిన విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు అవసరమైన వేద విద్యతో పాటు విద్యానంతరం ఆర్థిక సహకారాన్ని కూడా టీటీడీ అందిస్తోంది. సంస్కృతంలో విద్యాబోధన కొనసాగుతుంది. 12 ఏళ్ల వేద అధ్యయనం పూర్తిచేసిన విద్యార్థులకు సలక్షణ ఘనాపాటి, 8 ఏళ్ల స్మార్తం పూర్తిచేసిన వారికి స్మార్త భట్టారక, ఆగమమం పూర్తిచేసిన వారికి ఆగమ భట్టారక సర్టిఫికెట్లను అందిస్తారు. వీటితో పాటు వీరి జీవనానికి అవసరమైన ఆర్థిక సహకారం అందుతుంది. 12 ఏళ్ల కోర్సులో చేరిన విద్యార్థులకు రూ.3 లక్షలు, 8 ఏళ్ల కోర్సులో చేరిన వారికి రూ.లక్ష ఆయా విద్యార్థుల పేరు మీదగా ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తారు. కోర్సు పూర్తయిన అనంతరం సర్టిఫికెట్లతో పాటు వడ్డీతో కలిపి నగదును అందిస్తారు.



పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు

సంప్రదాయాలకు విస్తృత ప్రచారం

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన యోగ విద్యను వేద విద్యతో మిళితం చేసి ఇక్కడ అందిస్తున్నారు. ఉదయాన్నే బ్రహ్మ ముహూర్తాన నిద్రలేచిన విద్యార్థులు 6 నుంచి 7 గంటల వరకు యోగాసనాలు అభ్యసిస్తారు. ప్రాణాయామం, ఓం కారం, శాంతి మంత్రాలను పఠించి యోగ విద్యను పూర్తిచేస్తారు. అనంతరం తమ దైనందిక కార్యక్రమాలను నిర్వహించుకుని వేద విద్యకు ఉపక్రమిస్తారు.

వేద పఠనం రక్షణ కవచం



కోటప్పకొండ శైవక్షేత్రంలో వేద పఠనం చేయడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయి. వేద పఠనం ద్వారా ఉద్భవించే శక్తి తరంగాల వల్ల కోటప్పకొండ పరిసర ప్రాంతాలు స్వామి వారి రక్షణ వలయంలో ఉన్నట్టుగా భావించవచ్చు. వేద పఠనం వల్ల సకల శుభాలు వనగూరుతాయి.

– కృష్ణవాసుకి శ్రీకాంత్, సంస్కృత అధ్యాపకుడు

స్వామి వారి చెంత వేద పఠనం అద్భుతం



వేదాలకు మూలమైన మేధోదక్షిణామూర్తి సన్నిధిలో వేద పఠనం చేయడం పూర్వ జన్మ సుకృతం. భగవంతుడు మంత్రం ఆధీనంలో ఉంటాడు. అటువంటి మంత్రంలో ఉన్న శక్తి స్వామి వారి సన్నిధిలో వేద పఠనం వల్ల ద్విగుణీకృతమవుతుంది. కొండపైన స్వామి వారు కొండ కింద, స్వామి పాదాల చెంత వేద పఠనం అద్భుతం.

– చంద్రశేఖర ఘనాపాటి, అధ్యాపకుడు





వేద పఠనం చేస్తున్న విద్యార్థులు



- రైతు బజార్ల ద్వారా అమలు
- ఐదు కేజీలు కనీసం ఆర్డర్ ఇస్తే కూరగాయలు ఇంటికే
- ఈవారంలో మున్సిపాల్టీల్లో అమలుకు శ్రీకారం
- యాప్‌పై విస్తృత ప్రచారానికి రంగం సిద్ధం

కూర్చున్న చోటికే కూరగాయలు!

ఆన్‌లైన్ విధానం ద్వారా కూరగాయల సరఫరాకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇప్పటికే విజయవాడలోని రెండు రైతు బజార్లలో ఈ విధానం అమలు చేస్తుండగా ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల పరిధిలోని రైతు బజార్లలో అమలుకు రంగం సిద్ధం చేస్తోంది. ఉద్యోగులు, వృద్ధులు మార్కెట్‌కు వచ్చి కూరగాయలు తీసుకెళ్లలేని వారికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.

గుడివాడ : యాప్‌లో ఆర్డర్ చేస్తే నేరుగా రైతుబజారు నుంచి ఇంటికి కూరగాయలు తీసుకొచ్చే విధానం అందుబాటులోకి వచ్చింది. విజయవాడ నగరంలో రెండు రైతుబజార్లలో అమలు చేసిన ఈ విధానం కొద్దిరోజుల్లో మున్సిపాల్టీల్లోని రైతు బజార్లలో అమలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో 22 రైతుబజార్లు ఉన్నాయి. ఆన్‌లైన్ కూరగాయల సరఫరా విధానం ప్రస్తుతం విజయవాడలోని కేదారేశ్వరపేట, సింగ్ నగర్ రైతు బజార్లలో అమలు చేస్తున్నారు. ఈ వారంలో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కేంద్రాల్లో ఉన్న రైతు బజార్లలో ఆన్‌లైన్ కూరగాయల విధానం అమలు పరచాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు. ఇందులో భాగంగానే ఆన్‌లైన్ విధానం, మొబైల్ యాప్‌పై విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.

యాప్ ద్వారానే అన్నీ..

వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఈ రైతుబజార్ కృష్ణా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. అందులో అడిగే వివరాలు నింపి ఏఏ కూరగాయలు కావాలి అనే దాన్ని నింపి ఆర్డర్ ఇస్తే మనం కోరుకున్న నాణ్యమైన కూరగాయలు ఇంటి తలుపు తడతాయని చెబుతున్నారు.

ఐదు కేజీల కూరగాయలు కనీసం ఆర్డర్‌గా..

యాప్ ద్వారా కూరగాయలు బుక్ చేసుకోవాల్సిన వారు కనీసం ఐదు కేజీల కూరగాయలు ఆర్డర్ ఇవ్వాల్సి ఉంది. అంతకన్నా తక్కువ ఆర్డర్‌కు డెలివరీ ఉండదు. ప్రతి రోజు ఉదయం 10 నుంచి 12 గంటలలోపు ఆర్డర్ ఇవ్వాలి. వచ్చిన ఆర్డర్‌ను అదే రోజు సాయంత్రం 4 నుంచి 6 గంటలలోపు ఇంటికి డెలివరీ ఇస్తారు.

కేజీకి రూ.5 అదనం

ఇంటికి డెలివరీ ఇవ్వటానికి కేజీకి రూ.5 అదనంగా తీసుకుంటారు. రైతు బజారు బోర్డు ధరకన్నా ప్రతి కూరగాయల రకానికి ఐదు రూపాయలు డెలివరీ చేసినందుకు పొందుతారు. ఇందుకోసం ప్రతి రైతు బజారులో ఇద్దరు డెలివరీ బాయిస్, ప్యాకింగ్ కోసం ఇద్దరిని నియమిస్తారు.

సేవే మార్గం.. 'శ్రీసమాజ' ధ్యేయం

ఆపదలో ఉన్నారని తెలిస్తే చాలు.. అండగా మేమున్నామని నిలుస్తున్నారు. కొందరు లారీ డ్రైవర్లు సంఘటితంగా సేవా మార్గంలో సాగిపోతూ సమాజ సేవలో తరిస్తున్నారు. కష్టాల్లో ఉన్నవారికి శ్రీసమాజ సేవా సంఘం అన్నలా ఆదరిస్తోంది. తమవంతు సాయం చేస్తోంది.

మండవల్లి (కైకలూరు) : లారీ డ్రైవర్లు సంఘటితంగా ఏర్పడి సేవలో సాగిపోతున్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన దేవగళ్ల సత్యనారాయణ కష్టాల్లో ఉన్న ఆర్తులకు సాయం చేయడం అలవాటుగా మార్చుకున్నాడు. దీంతో ఐదేళ్ల క్రితం శ్రీసమాజ సేవా సంఘం అనే సంస్థను ఏర్పాటు చేశారు. దీని ద్వారా బ్లడ్ బాటిళ్ల సరఫరా, నడవలేని వారికి వాకర్స్, దివ్యాంగులకు వీల్‌చైర్స్, అగ్ని ప్రమాద బాధితులకు వంట పాత్రలు, దుస్తుల పంపిణీ, చలికాలంలో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేస్తున్నారు. అతను చేస్తున్న సేవా దృక్పథానికి ఆకర్షితులై పలువురు ఈ మార్గంలోకి వచ్చారు. అమలాపురానికి చెందిన గొవ్వాల గోపి, రాజమండ్రికి చెందిన గరగ శ్రీను, పాలకొల్లుకు చెందిన గూడవల్లి గంగయ్య, పశ్చిమ గోదావరి జిల్లా గోపాలపురానికి చెందిన వేముల కిరణ్‌కుమార్, రాజమండ్రికి చెందిన కడియం మధు స్పందించి శ్రీసమాజ సేవా సంఘంలో చేరారు.



రాజమండ్రిలో వాకర్ వితరణగా ఇస్తున్న శ్రీసమాజ సభ్యులు (ఫైల్)

దీంతో అప్పటి నుంచి ఎవరికైనా ఏదైనా సమస్య వచ్చినా ఈ సంఘం అక్కడికి చేరి వీలైనంత సాయం అందిస్తున్నారు. అత్యవసర సమయంలో రక్తం అవసరమైన వారు 81066 53638 అనే నంబరుకు ఫోన్ చేస్తే ఉచితంగా రక్తం అందిస్తామని సంస్థ కన్వీనర్ సత్యనారాయణ తెలిపారు.